తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690

సంపుటి:02 సంచిక :234 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 07 శనివారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

# కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛను హరిస్తుంది

## ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపితే నిర్బంధాలా?

నామ్మీద అక్కసుతో సచివాలయం గేట్లు కూడా తెరవడం లేదు : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 6 తెలుగు వెలుగు :** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్వేచ్ఛను హరిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతుంటే అడ్డుకుంటున్నారని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేనట్లుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున కేసీఆర్ ఏర్పాటు చేశారు.

వివరాలు 2లో

# వడ్డీ రేట్లు యధాతథం..

## రెపోరేటు 6.50 శాతంగా కొనసాగింపు

వడ్డీ రేట్లను ప్రకటించిన గవర్నర్ శక్తికాంత దాస్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 6తెలుగు వెలుగు :** దేశ ఆర్థిక వృద్ధి రేటు మందగించిన నేపథ్యంలో ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ నగదు నిల్వల నిష్పత్తిని 4.50 శాతం నుంచి 4 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచడంలో సహాయపడుతుందని, తద్వారా బ్యాంకులు వృద్ధిని వేగవంతం చేయడానికి మరింత ఎక్కువ రుణాలను పంపిణీ చేయగలవని భావిస్తున్నారు. ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రూ.1.16 లక్షల కోట్ల నగదును పెంచడంలో దోహదపడుతుంది. సెంట్రల్ బ్యాంక్ తన పాలసీ రేటులో అంటే రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటు 6.50 శాతం వద్ద కొనసాగుతోందని, ఫిబ్రవరి 2023 నుండి రెపో రేటులో ఎటువంటి మార్పు లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది.

వివరాలు 2లో



## మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా

# కాళిదాస్ కొలాంబ్‌కర్

**ముంబై, డిసెంబర్ 6 తెలుగు వెలుగు :** బీజేపీ సీనియర్ నాయకుడు కాళిదాస్ కొలాంబ్‌కర్ మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకర్ గా ప్రమాణస్వీకారం చేశారు. ఆ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కొలాంబ్‌కర్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. మహారాష్ట్ర రాజ్‌భవన్‌లో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో కాళిదాస్ కొలాంబ్‌కర్ ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో కొలాంబ్‌కర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఆ తర్వాత అసెంబ్లీకి శాశ్వత స్పీకర్‌ను, డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. కాగా మహా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, అజిత్‌పవార్ ఎన్సీపీ, ఏక్‌నాథ్ షిండే శివసేనలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది. దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ డిప్యూటీ సీఎంలుగా ప్రమాణస్వీకారాలు చేశారు. త్వరలో నూతన అసెంబ్లీ కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో ప్రొటెం స్పీకర్‌ను నియమించి ప్రమాణస్వీకారం చేయించారు.

# 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్

## ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి గ్రీన్ సిగ్నల్

## పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్

పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్, డిసెంబర్ 6తెలుగు వెలుగు :** ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి లైన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టులో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ..

వివరాలు 2లో

● అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు ● పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ● సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం ● పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీలు, పదోన్నతులు ● ప్రజా పాలన విజయోత్సవాలలో సిఎం రేవంత్ రెడ్డి ● హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ● పోలీస్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ● రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం ● 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్ ● సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం ● ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



## తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో

# పూర్తి స్వేచ్ఛ

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హోం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు.

వివరాలు 2లో

## రాష్ట్రంలో చాలా అద్భుతంగా

# కాంగ్రెస్ పాలన

ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, డిసెంబర్ 6తెలుగు వెలుగు :** డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కానుంది. బీఆర్ఎస్ నేతల విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చాలా అద్భుతంగా కొనసాగుతోందని.. అది ఓర్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని మండి పడ్డారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక శాఖను ముందుకు కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రపంచ వాతావరణం వల్ల గ్రీన్ ఎనర్జీ పై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని.. త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీ తీసుకురాబోతునాం అని భట్టి విక్రమార్క అన్నారు.

వివరాలు 2లో

## రాజ్యసభలో

# నోట్ల కలకలం

## 222 సీటు వద్ద రూ. 500 కట్టలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 6 తెలుగు వెలుగు :** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎగువ సభ లో భారీగా నగదు పట్టుబడింది. ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద నోట్ల కట్ట లభ్యమైనట్లు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ తాజాగా వెల్లడించారు. సాధారణ భద్రతా తనిఖీల్లో భాగంగా గురువారం సభ వాయిదా పడిన తర్వాత సెక్యూరిటీ సిబ్బంది తనిఖీలు నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.500 నోట్లతో ఉన్న నగదు కట్టను గుర్తించినట్లు చెప్పారు. సీటు నంబర్ 222 నుంచి భద్రతా అధికారులు కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

వివరాలు 2లో

## సభకు కేవలం రూ.500లతో

# మాత్రమే వెళ్లా :

## ఎంపీ అభిషేక్ సింఘ్వీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 6 తెలుగు వెలుగు :** రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద గురువారం తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో భారీగా నదును గుర్తించారు. ఈ అంశంపై ఇవాళ సభలో దుమారం రేగింది. అయితే ఆ ఘటన పట్ల తెలంగాణ నుంచి ఎంపీగా ఎన్నికైన సింఘ్వీ ఓ వీడియో ద్వారా ప్రకటన చేశారు. రాజ్యసభకు వెళ్తున్న సమయంలో.. ఒకే ఒక్క రూ.500 నోటు పట్టుకెళ్లుతానని సింఘ్వీ తెలిపారు. తన సీటు వద్ద నోట్ల కట్టలు ఉన్న విషయాన్ని మొదటిసారి విన్నట్లు చెప్పారు. గురువారం రోజున

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## నాడు వారు...నేడు వీరు ..

## ప్రశ్నిస్తే ఎదురుదాడులు

రాజకీయ పార్టీలు అన్నీ ఒకేలా వ్యవహరిస్తాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓ మాట? అధికారం రాగానే మరో మాట. ఇది వాటి సహజ స్వభావం. పార్లమెంట్ సమావేశాలు అందుకు ఉదాహరణ. పార్లమెంట్ ని స్తంభింపజేయడం ప్రజాస్వామ్య రూపమేనని ఒకప్పుడు వాదించిన బిజెపి నేతలు ఇప్పుడు అదే పని చేస్తున్న ప్రతిపక్షంపై మండిపడుతున్నారు. ప్రతిపక్షాల నిరసన పార్లమెంట్ 'హైజాకింగ్' అట. ఈ మాట స్వయంగా ప్రధాని అన్నారు. అప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన నిరసన ఇప్పుడు పార్లమెంటును హైజాక్ చేయడం ఎలా అవుతుందో బీజేపీ నేతలే చెప్పాలి. తన సొంత రాజకీయ సందేశాలు ఇవ్వడానికి బిజెపి నాయకులు పార్లమెంటును వేదికగా ఉపయోగించు కుంటున్నారు. బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై ప్రతిపక్ష బిజెపి సభ్యులు పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేయడాన్ని 2012 సెప్టెంబరులో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తప్పుపట్టారు. దీనిపై బిజెపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ స్పందిస్తూ పార్లమెంట్ సమావేశాలను సాగనీయకపోవడం కూడా ప్రజాస్వామ్య రూపమేనని బదులిచ్చారు. యుపిఎ-2 ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వచ్చాయని, అందుకే సభలో ఆందోళన చేస్తున్నా మని ఆమె తెలిపారు. ఇది జరిగి ఓ సంవత్సరం గడిచింది. పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘించారంటూ 20 మంది బిజెపి, తెలుగుదేశం సభ్యులను హౌస్ బులెటిన్‌లో ప్రస్తావించినందుకు బిజెపి ఎగువ సభలో నిరసన తెలిపి, ఆ తర్వాత వాకౌట్ చేసింది. దీనిని సీనియర్ నేత అరుణ్ జైట్లీ సమర్ధించుకున్నారు. ఆందోళన చేసిన అధికార పక్ష సభ్యులను వదిలేసి కేవలం ప్రతిపక్ష సభ్యులను మాత్రమే శిక్షించారని ఆయన మండిపడ్డారు. ఘటనలు జరిగి దశాబ్ద కాలం అయింది. ఇప్పుడు పార్లమెంట్ లో స్థానాలు మారాయి. అటు వారు ఇటు, ఇటు వారు అటు అయ్యారు. ప్రధా ని నరేంద్ర మోడీ ఆనాటి పార్టీ నేతల మాటలు మరచిపోయారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్షాల నిరసన 'హైజాకిం గ్'కు ఓ రూపమని వ్యాఖ్యానించారు. 'ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం విచ్ఛిన్నకర ఎత్తుగడల ద్వారా పార్లమెంటుపై నియంత్రణకు నిరంతరం ప్రయత్నిస్తున్నారు' అని విమర్శించారు. అప్పటి నుండి ఆయన మద్దతుదారులు, ఇతర బిజెపి నేతలు ఆయన మాటలను తరచూ వల్లె వేస్తూ పార్లమెంట్ కార్యకలాపాలను స్తంభింపజేయడానికి ఏ రూపంలో ప్రయత్నించినప్పటికీ అది దేశాభివృద్ధిని అడ్డుకోవడానికి జరిపే కుట్రగానే భావించాలంటూ వితండవాదం మొదలు పెట్టారు. ఇక కార్పొరేట్ మీడియా కూడా ప్రధాని వ్యాఖ్యలను వెనకేసుకొచ్చింది. కొన్ని అంశాలపై చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ నుండి ప్రజల దృష్టిని మరలించేందుకు అది ప్రయత్నిస్తోంది కూడా. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యుల మధ్య నెలకొన్న వివాదానికి అదానీ కేంద్ర బిందువయ్యారు. ఆయనపై మోసం, ముడుపు ల ఆరోపణలు మోపుతూ న్యూయార్క్ కోర్టులో ఛార్జిషీటు దాఖలైంది. కేంద్ర ప్రభుత్వానికి, అదానీ గ్రూపునకు మధ్య ఉన్న సంబంధాలపై కాంగ్రెస్‌తో పాటు అనేక ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై చట్టసభలో చర్చించాలని ఆ పార్టీలు కోరుతుంటే ప్రభుత్వం ససేమిరా అంటోంది. ఘర్షణలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌పై కూడా చర్చించాల్సి ఉన్నదని ప్రతిపక్షాలు అడుగుతుంటే అందుకు కూడా ప్రభుత్వం అంగీకరించడం లేదు. దీంతో సభ నుండి వాకౌట్ చేయడమో లేదా సభను బహిష్కరించడమో తప్ప ప్రతిపక్షాలకు వేరే మార్గం లేకుండా పోతోంది. రూల్ 267 కింద ప్రతిపక్షాలు అసాధారణ రీతిలో నోటీసులు అందించారు. లిస్టింగ్ అయిన సభా కార్యక్రమాలను ఆపేసి, అత్యవసర అంశాలపై చర్చకు పట్టుపట్టడానికి ఈ రూల్‌ను ప్రతిపక్షాలు వాడుకుంటాయి. సభా కార్యకలాపాలు నిలిచిపోవడానికి ప్రతిపక్షాలే బాధ్యత వహించాలని కార్పొరేట్ మీడియా నిందిస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే ముగిసిపోతాయేమోనని అది ఆందోళన వ్యక్తం చేస్తోంది.రూల్ 267 కింద చర్చకు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ నిరాకరించారు. మణిపూర్ హింస, వరదల బారినపడి నష్టపోయిన వాయనాడ్‌కు ప్రత్యేక సాయం, బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న హింసపై కూడా చర్చ జరగాలని ప్రతిపక్షాలు కోరగా ప్రభుత్వం విముఖత చూపుతోంది. 2012లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష బిజెపి డిమాండ్ మేరకు బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై చర్చించేందుకు అంగీకరించారు. నిర్భయ సామూహిక అత్యాచార ఘటనపై కూడా రోజుల తరబడి చర్చ సాగింది. ఈ చర్చల కారణంగానే లైంగిక దాడి విషయంలో కొత్త చట్టం వచ్చింది. అయితే ఇప్పుడు కాషాయ పార్టీ మాత్రం పార్లమెంటును తన రాజకీయ సందేశాల కోసం వాడుకుంటోంది. సభలో చర్చల సమయంలో హిందీని ప్రధాన భాషగా రుద్దేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. ఇరువురు సభాపతులు తటస్థ పరిశీలకుల మాదిరిగా కాకుండా బిజెపి ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే ప్రతిపక్ష నేతల మైక్రోఫోన్లను కట్ చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా సభా కార్యకలాపాలు ఏకపక్షంగానే సాగుతున్నాయి. ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే వారిని సభ నుండి బహిష్కరిస్తున్న ఉదంతాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. హిందూత్వ ప్రచార చిత్రం 'ది సబర్మతి రిపోర్ట్'ను వీక్షించేందుకు మోడీ, ఆయన క్యాబినెట్ సహచరులు ఇటీవల పార్లమెంట్ గ్రంథాలయాన్ని వేదికగా మార్చేశారు. గడచిన రెండు ప్రభుత్వాల పాలనలోనూ ప్రధాని మోడీ పార్లమెంటుకు వచ్చిన సందర్భాలు చాలా అరుదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు

తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానాన్ని కూడా ఆయన ఎన్నికల ప్రచారంగా మార్చేశారు. పార్లమెంటులో ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలపై ప్రభుత్వ వైఖరిని ఆయన స్పష్టం చేయలేదు. ఒకవేళ ప్రభుత్వం వైపు నుండి సమాధానాలు వచ్చినా అవి సాదాసీదాగా, దాటవేసే రీతిలో ఉంటున్నాయి. సభలో చర్చ జరపకుండానే అనేక బిల్లులను ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. బిల్లుల ప్రతులు తమకు అందలేదని, ముసాయిదాల అధ్యయనానికి తమకు తగిన సమయం ఇవ్వలేదని ప్రతిపక్షం తరచూ ఫిర్యాదు చేసింది. ప్రతిపక్ష ఎంపీలను ప్రజలు తిరస్కరించారంటూ మోడీ చేసిన ప్రకటన వారి పాత్రను తక్కువ చేసి చూపడమే అవుతుంది. వాస్తవానికి ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించింది ప్రతిపక్షాలను కాదు? బిజెపినే. భారత ప్రజాస్వామ్యంపై వ్యక్తమవుతున్న ఆందోళనకు పార్లమెంట్ 'హైజాకింగే' నిజమైన కారణమైతే అందుకు ఎవరిని నిందించాలో అందరికీ తెలిసిందే.

## తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో

# పూర్తి స్వేచ్ఛ

మొదటి పేజీ తరువాయి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాధ్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హోం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హోం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హోం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్‌ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్‌ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్‌ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్‌ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునీకీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్‌ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం

# స్వేచ్ఛను హరిస్తుంది

మొదటి పేజీ తరువాయి

సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి గౌరవించుకున్నామని చెప్పారు. తమమీద అక్కసుతో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నాడు కనీసం గేట్లు కూడా తెరవకుండా ఆ మహనీయున్ని నిర్బంధించి, అవమానిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ నిర్బంధిస్తున్నది బీఆర్ఎస్ నేతలను కాదని, అంబేద్కర్‌నని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్లక్ష్యం చేయడం వెనుక మీ ఉద్దేశమేంటని ప్రశ్నించారు. దళితబంధు తొలగించి అంబేద్కర్ అభయహస్తం తెస్తామన్నారని, ఇప్పటి వరకు దాని అమలు ఊసేలేదని విమర్శించారు. దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారిపై దండిగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎలాంటి ఏర్పాట్లు చేయలేదన్నారు. వందల మంది పోలీసులను పెట్టి తమను నిర్బంధిస్తున్నారని విమర్శించారు. గురుకులాల్లో 48 మంది విద్యార్థులు చనిపోయారన్నారు. గురుకుల విద్యార్థులను తాము ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కిస్తే.. మీరు పాడె ఎక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదేనా మీరు అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ గురుకుల బాటను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్ గాంధీని అడ్డుకుంటే సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగం గురించి మాట్లాడుతాడని, అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలను అడ్డుకోవడం ఎంతవరకు కరెక్టని విమర్శించారు. రాహుల్ గాంధీ చెప్పేదొకటి చేసేదొకటన్నారు. మీ సీఎంకు జ్ఞానోదయం చేయాలంటూ రాహుల్ గాంధీకి సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతామని చెప్పారు. మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకునేదని, కావాలని అడుక్కుంటే రాదని ఎద్దేవా చేశారు. కనీసం నెల రోజులు సమావేశాలు జరగాలన్నారు. సచివాలయంలో రేవంత్ రెడ్డి ప్రతిష్టిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా లేదా కాంగ్రెస్ తల్లి విగ్రహమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం మారినప్పుడల్లా లోగోలు, నంబర్ ప్లేట్లు మారాలా అని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టారని విమర్శించారు. ఉద్యమ సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా తెలంగాణ తల్లి విగ్రహాలు పెట్టుకున్నారని చెప్పారు. నాలుగేండ్ల తర్వాత ఎక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలో.. ఎక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం ఉండాలో అక్కడికి పంపిస్తామన్నారు.

## వడ్డీ రేట్లు

# యధాతథం..

మొదటి పేజీ తరువాయి

క్యాష్ రిజర్వ్ రేషియోలో 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. %జ== -% 4.50 శాతం నుండి 4 శాతానికి తగ్గించారు. నగదు నిల్వల నిష్పత్తి తగ్గింపును రెండు దశల్లో అమలు చేయనున్నారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్ల అదనపు నగదు అందుబాటులోకి వస్తుంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ మూడు రోజుల సమావేశం డిసెంబర్ 4న ప్రారంభం కాగా, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం(డిసెంబర్ 6) ప్రకటించారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వృద్ధిని కొనసాగించడంతోపాటు ధరలను స్థిరంగా ఉంచడమే మా లక్ష్యం అని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. అదే సమయంలో వృద్ధిని కొనసాగించడం ముఖ్యమని, ఇది ఆర్‌బిఐ చట్టంలో కూడా ఉందన్నారు. జిడిపి వృద్ధి రేటు క్షీణతపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, ఆర్థిక వృద్ధి రేటు క్షీణతకు కారణం పారిశ్రామిక ఉత్పత్తి క్షీణత. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పారిశ్రామిక వృద్ధిరేటు 7.2 శాతం కాగా, రెండో త్రైమాసికంలో 2.1 శాతానికి తగ్గింది. తయారీ రంగం వృద్ధి రేటు తగ్గిందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగిందని, అయితే పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ తగ్గుతోందని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. ఆర్‌బీఐ వృద్ధి రేటు అంచనాను తగ్గించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, ఆర్‌బిఐ జిడిపి వృద్ధి రేటు 6.6 శాతంగా అంచనా వేసింది. ఇది అంతకుముందు 7.2 శాతం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జీపీపీ వృద్ధి రేటు 6.6 శాతంగా, నాల్గవ త్రైమాసికంలో 6.8 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది.

## రాజ్యసభలో

# నోట్ల కలకలం

మొదటి పేజీ తరువాయి

ఆ సీటు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన ఎంపీ అభిషేక్ మను సింఘ్వీనికి కేటాయించిందిగా గుర్తించినట్లు చైర్మన్ వెల్లడించారు. ఈ అంశంపై విచారణకు ఆదేశించినట్లు ధన్‌ఖర్ వెల్లడించారు. మరోవైపు తాజా ఘటనపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంలో సింఘ్వీ పేరును ప్రస్తావించడంపై మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు.

## 51 గ్రామాల విలీనానికి

# లైన్ క్లియర్

మొదటి పేజీ తరువాయి

మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్.పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీల్లో 51 గ్రామాలు విలీనం కానున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 28 గ్రామాలు ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 12 గ్రామాలు, సంగారెడ్డి జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో 11గ్రామాలు విలీనం కానున్నాయి. ఈ గ్రామాలన్నీ కూడా ఔటర్ రింగు రోడ్డుకు అనుకున్న గ్రామాలే. శివారు గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం తర్వాత వీటన్నింటినీ గ్రేటర్‌లో కలిపే అవకాశం ఉంది. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, తారామతిపేట పంచాయతీలు విలీనం కానున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమిగూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనం కానుంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామపంచాయతీ.. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు విలీనమవుతాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు కలవనున్నాయి. నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు విలీనమవుతాయి. పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివానిసింగారం, చౌదరిగూడ విలీనం కానున్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనమవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి.విలీన ప్రక్రియతో రెండు, మూడునెలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇక్కడి గ్రామాల్లో జరిగే అవకాశం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపాలిటీల పదవీకాలం కూడా వచ్చే ఏడాది జనవరితో పూర్తికానుంది. ఆ తర్వాత ఇప్పుడు విలీనమైన 51 గ్రామపంచాయతీలతో కలిపి ఎన్నికలు నిర్వహించనున్నారు. మరోవైపు పంచాయతీల విలీనంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో విలీనంతో తాము ఉపాధి పనులు కోల్పోవడంతో పాటు.. పన్నుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సభకు కేవలం రూ.500లతో

# మాత్రమే వెళ్లా :

మొదటి పేజీ తరువాయి

మధ్యాహ్నం 12.57 నిమిషాలకు సభలోకి వెళ్లానని, ఆ తర్వాత సరిగ్గా ఒంటి గంటకు సభ నుంచి బయటకు వచ్చినట్లు తెలిపారు. ఆ తర్వాత క్యాంటీన్‌లో అయోధ్య రామిరెడ్డితో కలిసి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు కూర్చున్నట్లు చెప్పారు. సభలో 3 నిమిషాలు, క్యాంటీన్‌లో 30 నిమిషాలు మాత్రమే ఉన్నానని, దీనిపై కూడా రాజకీయం చేస్తున్నట్లు తెలిపారు. రాజ్యసభలో 222 సీటు నెంబర్‌ను అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించారు. అయితే ఆ సీటు వద్ద నగదు లభించిన అంశంపై విచారణ చేపట్టనున్నట్లు చైర్మెన్ ధనకర్ తెలిపారు.

## రాష్ట్రంలో చాలా అద్భుతంగా

# కాంగ్రెస్ పాలన

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం అని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క యాద్రాద్రి భద్రాద్రి పవర్ ప్లాంట్ల వద్ద గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల ప్రతి ఏటా 170 కోట్లకు పైగా భారం పడిందన్నారు. కొంతమంది స్వార్థం వల్ల విద్యుత్ రంగంలో ఆర్థిక భారం పడుతుందని భట్టి అన్నారు. ఛత్తీస్ ఘడ్ ఒప్పందాల వల్ల 630 ఆర్థిక భారం ప్రభుత్వం పై పడుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసి యాదద్రిలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అనుసంధానం చేయబోతున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల విద్యుత్ డిస్కంల పై దాదాపుగా 10వేల కోట్ల భారం పడుతుందని విమర్శలు గుప్పించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 24 గంటల కరెంటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 50లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. భవిష్యత్తులో అన్ని రకాల విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు లేకుండా చర్యలు తీసుకున్నామని. అన్ని రంగాలతో కూడిన విజన్ డాక్యుమెంట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ తయారు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా 1.28 కోట్ల దరఖాస్తులు ప్రజా పాలనలో వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

# 420 హామీలిచ్చి నెరవేర్చకుండా కాంగ్రెస్ " 420 " పార్టీ గా మారింది

## ప్రజా పాలన అంటే 6గ్యారెంటీలు, హామీలు అమలు చేయకపోవడమేనా..?

కాంగ్రెస్ ఏడాదిపాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది..

ప్రజా వ్యతిరేకత కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ విజయోత్సవాల పేరిట డ్రామాలు చేస్తుంది..

చొప్పదండి పోరుబాట సభలోబిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6 )



రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలిచ్చిందని, ఏడాదైనా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమై కాంగ్రెస్ " 420 " పార్టీగా నిలిచిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున చొప్పదండి పట్టణంలో భారీ వాహన ర్యాలీ, సభ జరిగింది. . ఇట్టి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజాపాలన ఫెయిలయిందన్నారు. ప్రజా పాలన అంటే కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు, హామీలు , 6 గ్యారంటీలు అమలు చేయకపోవడమేనా అని ప్రశ్నించారు. ఏడాదిలో కాంగ్రెస్ ఏం సాధించిందేమిలేదని, అయినా డొల్ల ప్రచారంచేసుకుంటుందని ,విజయోత్సవాలు సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ విజయోత్సవ సంబరాలు ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా..? 80వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..?6 గ్యారెంటీల పేరుతో మోసం చేసినందుకా! ఆడబిడ్డలకురూ .2500 ఇచ్చినందుకా..?నిరుద్యోగులకు భృతి 4016 ఇచ్చినందుగా .? రైతు భరోసా ఎగ్గొట్టినందుకా..?రైతులందరికీ రుణ మాఫీ చేసినందుకా..? పేదలకు ఇళ్ల స్థలాలు .. గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇచ్చినందుకా..? ఇవన్నీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలే... ఇవన్నీ నెరవేర్చామని సంబరాలు చేసుకుంటుందో సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుంద్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి గొప్పలు చెప్పుకోవడానికి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియం చేస్తూ వేడుకలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల్లో గెలుపు ఆరాటం తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీ లిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కాంగ్రెస్ కుంటిసాకులు చెబుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని తెలిసి కూడా , రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రూ .7500 ల ను ఎగ్గొట్టిందన్నారు. మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని చెప్పి నేడు ఆ విషయంపై ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక విద్యార్థినిలకు, యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు సంబంధిత కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిమోసం చేశారన్నారు. వృద్ధాప్య ,ఒంటరి మహిళా, వికలాంగుల పింఛన్లను పెంచుతామని మోసం చేసిందన్నారు. అలాగే రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి.. కొంతమందికే రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక సన్నాలకే బోనస్ అంటూ రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని బిజెపి ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ నయ వంచన పాలన, మోసంపై ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పేర్కొ శ్రావణ్ కుమార్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భక్తుల లక్ష్మీనారాయణ తాళ్లపల్లి శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ యాదవ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శులు చేపూరి సత్యం కోశాధికారి వైద్య రామానుజన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ రెడ్డి దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వినయ్ సాగర్ మల్యాల మరియు చొప్పదండి కౌన్సిలర్లు శ్రావణ్ మండల అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ సుదర్శన్ రెడ్డి రవీందర్ రెడ్డి స్కూల్ అశోక్ మరియు వివిధ మోర్చాల అధ్యక్షులు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### ఇంజనీరింగ్ ,విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు .

సంగారెడ్డి ,డిసెంబర్ 06 :- తెలుగు వెలుగు ప్రతినిధి



శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూల్స్, కళాశాలలు, కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు) , సాంఘీక సంక్షేమశాఖ, ,గిరిజన సంక్షేమశాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ వసతి గృహాలలో మౌలిక వసతుల అభివృద్ధి పై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, టీడబ్ల్యూఈఐడీ ఇంజనీరింగ్ అధికారులు ,వసతి గృహ అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాటాడుతూ , ప్రతీ విద్యాసంస్థలో తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికలను సమర్పించాలన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన పనుల వివరాలను సమర్పించాలని వసతిగృహ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, టీడబ్ల్యూఈఐడీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంకా పూర్తి కాలేని పనులను గుర్తించి, వాటి ప్రాధాన్యతను బట్టి నివేదికలు తయారు చేయాలని సూచించారు.పాఠశాలల్లో జరిగిన మరమ్మతులు నివేదిక లు అందించాలని తెలిపారు . కొన్ని పాఠశాలల్లో రిపేర్లు ఇంకా మిగిలి ఉన్నాయని గుర్తించి, వాటిని సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాలల్లో నీటి సరఫరా, మరుగుదొడ్లు, భవనాలు, విద్యుత్ సరఫరా వంటి అంశాలను పరిశీలించి వాటి మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.వసతిగృహాల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని ఆదేశించారు . భోజనం నాణ్యతను పరిశీలించడానికి అధికారుల తరచు సందర్శనలు చేయాలని సూచించారు. వసతిగృహాల్లో శుభ్రత పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ప్రతి రోజు శుభ్రతను పరిశీలించాల్సిన బాధ్యత ఎంపీడీవోలకి, గ్రామ పంచాయతీ సెక్రెటరీలకు ఉందని ఆమె స్పష్టం చేశారు.పాఠశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చిమొక్కలు, చెత్త,, అపరిశుభ్రతను తొలగించాల్సిన భాద్యత ఎంపీడీఓలు,పంచాయతీ సెక్రిటర్లదేనని కలెక్టర్ స్పష్టం చేశారు . ఈ పనిని పంచాయతీరాజ్ అధికారులు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుల సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా శానిటేషన్ అంశంపై సచివాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆమె సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,ట్రైనీ కలెక్టర్ మనోజ్ , ఈ ఈ పి ఆర్ జగదీష్ , డి ఇ ఓ వెంకటేశ్వర్లు ,వెనుకబడినతరగతుల సంక్షేమశాఖ జగదీశ్ ,ఆర్ సి లు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా విద్యార్థులకు అవగాహన

తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 6
కొమరం జిల్లా ఆసిఫాబాద్

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాత్మా జ్యోతిబాపులే పాఠశాల లో పోలీస్ కళాబృందం వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్,గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా సి. ఐ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని , తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో సి. ఐ. రాజేంద్రప్రసాద్ ,ఎస్.ఐ. రమేష్ మరియు పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు రాంచెందేర్,రోహిత్, చంద్రశేఖర్,రజిత, సంఘవి ,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులర్పించిన

### టి ఆర్ ఆర్ ఎస్ నాయకులు

### బిబిభారత రాజ్యాంగం బుక్ ప్రతి ఇంట్లో ఉండాలి

### బేగంపేట నర్సింహులు..

తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 6

హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో శుక్రవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మాచెర్ల అర్జున్,జిల్లా సంయుక్త కార్యదర్శి తిప్పరాజు కృష్ణ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సింహులు , బి. వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై డా.బీఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.బేగంపేట నర్సింహులు మాట్లాడుతూ డబ్బు, అధికారం ,కులం, మతం అన్ని రంగాల్లో పెత్తనం చెలాయిస్తున్న నేటి పరిస్థితుల్లో అంబెద్కర్ ఆశయాలను మరింత నిబద్ధతతో అమలు చేయాల్సిన అవసరాన్ని చెబుతున్నాయి.రాజకీయాలు వ్యాపారంగా మారిపోయాయి. పార్టీలు పేద ,బడుగు, బలహీన వర్గాలను ఓటు బ్యాంకుగా మాత్రమే గుర్తిస్తున్న నేపథ్యంలో రాజనీతి దార్శనికుడు,బడుగుల ఆశాజ్యోతి, బహుజనుల దేవుడు బాబాసాహేబ్ అంబేద్కర్ సిద్ధాంతాలను ,ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు అన్నారు.భారత రాజ్యాంగాన్ని ప్రతి వ్యక్తి ఇంట్లో పెట్టుకోవాలని వారన్నారు.జయంతి కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ సెక్రటరీ బాలకృష్ణ, జిల్లా సీనియర్ నాయకులు బోర నర్సింహులు,నాయకులు శ్రీనివాస్,అర్జున్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నా

### డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి డిసెంబర్ 06

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రాజారాంతాండ గ్రామానికి చెందిన మణిరాం గారి నూతన గృహప్రవేశం వేడుక కార్యక్రమంలో పాల్గొన్నా పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పాల్గొని ముందుగా నూతన గృహప్రవేశం చేసిన మాణిరాం కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు నాయకులు దామ నాగన్న మాజీ ఎంపీపీ.పల్లవి పర్శురామ్ రాథోడ్ తాజా మాజీ సర్పంచ్ .ముంగీలాల్ ఉప సర్పంచ్ ఖిరు నాయక్ మాజీ సర్పంచ్, సంజీవరెడ్డి, రాథోడ్ నెహ్రు,గోత్తి దేవిసింగ్,రాంకిషన్. మస్తాన్. జానీ పటేల్ మనిరాం.బాబుసింగ్. మన్నా నాయక్,శంకర్.కిషన్,డీలర్ రవీందర్, రాజు జైసింగ్, హన్సరాజ్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఖేడ్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు స్వెటర్లను మరియు నిత్యవసర సరుకులను అందించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 06

నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయంలో ఈరోజు ప్రజా పాలన ప్రజా-విజయోత్సవాలలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు సన్మానించి మరియు నిత్యవసర సరుకులను మరియు నారాయణి షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో స్వెటర్లను మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ కౌన్సిలర్లతో కలిసి అందించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు నారాయణఖేడ్ నియోజకవర్గ ఆర్డివో అశోక్ చక్రవర్తి మరియు మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, సద్దాం, వివేకానంద, హనుమా%శీ%డ్లు, రాజేష్, రామకృష్ణ, మాజిద్ కౌన్సిలర్లు, మరియు పందరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,గుండె రావు పాటిల్,తదితరులు పాల్గొన్నారు






# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6**

భారత రాజ్యాంగ నిర్మాత,అట్టడుగు వర్గాల భాగ్యవిధాత యావత్ జాతికి నిత్య స్ఫూర్తి ప్రధాత,భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా,కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పట్టణ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్,దళిత సంఘ నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ...అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన ,మహానేత, ప్రతీ ఒక్కరికీ ఆదర్శం ఆయన చూపిన బాటలో మనందరం ముందుకు నడవాలని పేర్కొన్నారు.. కార్యక్రమంలో ఖాలీద్,రాజ్ కుమార్, ప్రభాకర్, శ్రీధర్,పలువురు సంఘనాయకులు ఉన్నారు.



# ఈ నెల 9న తెలంగాణ బంద్

**హైదరాబాద్: తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ఈనెల 9న తెలంగాణ బంద్ కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ములుగు జిల్లాల్లో జరిగిన ఎన్కౌంటర్ కు నిరసనగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్కు పిలుపునిచ్చినట్టు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ స్పష్టం చేశారు..పోకలమ్మ వాగు వద్ద జరిగిన ఎన్కౌంటర్లో మొత్తం ఏడుగులు మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇక అటు ఏటూరునాగారంలో మావోయిస్టుల ఎన్కౌంటర్పై బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏటూరునాగారంలో మావోయిస్టుల ఎన్కౌంటర్పై మాకు అనుమానాలు ఉన్నాయని బాంబ్ పేల్చారు. ఫేక్ ఎన్కౌంటర్లు ఎప్పటికైనా తప్పే.. గతంలో కేసీఆర్ కూడా ఎన్కౌంటర్లకు ఒప్పుకోలేదన్నారు..




# రెవెన్యూ సదస్సులను ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలి

## సిపిఎం డిమాండ్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు తిరుపతిలో నేడు కచ్చాపి ఆడిటోరియంలో ప్రారంభమైంది ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఫిర్యాదు చేయడం జరిగింది.సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన తరువాత వందవాసి నాగరాజు మాట్లాడుతూ తిరుపతి నగరంలో రెవెన్యూ డివిజన్ 24 డివిజన్లు ఉన్నాయి ప్రజల సమస్యలు పరిష్కారం కావాలన్నా కాలవలు ప్రభుత్వ స్థలాలు చెరువులు కబ్జాల గురై అన్యాక్రాంతమైన స్థలాల సమస్యలు పరిష్కారం కావాలన్నా వ్యక్తిగత సమస్యలు పరిష్కారం కావాలన్నా ప్రజలకు ఉపయోగపడే రీతిలో తిరుపతి నగరంలో ఉన్న 24 డివిజల్లో సదస్సులు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సదస్సులు నిర్వహించే రెండు రోజులు ముందు రెవిన్యూ డివిజన్ పరిధిలో ప్రజలకు సదస్సులు జరుగుతున్న సంగతి తెలిసే విధంగా ప్రచార నిర్వహించాలని ప్రజలు పెట్టుకున్న అర్జీలపై తక్షణం సదస్సు లో స్పందించి పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇంత పెద్ద ఏరియాకు కేవలం మూడు రోజులు మాత్రమే నిర్వహించి ఆ మూడు రోజుల్లో కూడా నేడు నిర్వహించిన సదస్సు ప్రజలు ఎవరు రాకుండా తూతూ మంత్రంగా నిర్వహించడం వల్ల ప్రభుత్వం తీసుకొచ్చిన ఉద్దేశం నీరు కారుతుందని ప్రజల ఎవరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేరని అట్లా కాకుండా ప్రభుత్వం ఏ ఉద్దేశంతో పెట్టిందో ఆ ఉద్దేశం నెరవేరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సదస్సులు సక్రమంగా జరిగేటట్టు ఆర్డీవో తాసిల్దార్ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇంటి సర్వే చేసి సర్టిఫికెట్ ఇవ్వడం ఉచిత రిజిస్ట్రేషన్ తిరుపతి పట్టణంలో రెవెన్యూ డివిజన్లు వారీగా సదస్సులు నిర్వహించాలి. కాల్వల ఆక్రమణలను అరికట్టాలి. తిరుపతిలో 22%ఖ% నుండి మినహాయించిన ఇంటి స్థలాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి. అర్బన్ మండలంలోని గ్రామాలలో ఆక్రమణాలను అరికట్టాలి. మంగళం ప్రాంతంలో రెవెన్యూ సర్వే అకాడమీకి కేటాయించిన 43 ఎకరాల ప్రభుత్వ స్థలాలను మంగళం బి టి ఆర్ కాలనీ వాసులకు కేటాయించాలి. శెట్టిపల్లి ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కారం చేయాలి.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.నమస్కారములతో కే వేణుగోపాల్ సిపిఎం నగర కార్యదర్శి





# కల్తీ ఆహార పదార్థాలను అమ్ముతున్న సీట్ హౌస్ యజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలి.

## మున్సిపల్ కమిషనర్ వెంటనే బేకరీస్ స్వీట్ హౌస్ లపై తనిఖీలు చేపట్టాలి.

## డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్.

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిన్న రాత్రి కల్తీ ఆహార పదార్థాలను అమ్ముతున్న సీట్ హౌస్ పై మిగతా హెూటల్స్ బేకరీల పైన తనిఖీలు చేపట్టి చర్యలు, ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించే విధంగా చూడాలి, ప్రజల ఆరోగ్యాలు కాపాడాలి ఈరోజు సదాశిపేట మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సదాశివపేట బస్టాండ్ పక్కన ఉన్న శ్రీ బాలాజీ దినేష్ కుమార్ సీట్ హౌస్ లో, వారి లాభాల కోసం కల్తీ ఆహార పదార్థాలను అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలను కరాబు చేస్తున్న సీట్ హౌస్ యజమాన్యంపై జిల్లా ఆహార కల్తీ నిరోధక అధికారులు వెంటనే ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు స్వయాన ఆరోగ్య శాఖ మంత్రి చెప్పిన అధికారులు మాత్రం తనిఖీలు చేయడంలో మీనవేషాలు వేయడం సరైనది కాదు వెంటనే అధికారులు ఆఫీసులను వీడి సీట్ హౌస్ లు బేకరీలు హెూటల్స్ పైన తనిఖీలు చేపట్టాలని కోరారు డివైఎఫ్ఐ పట్టణ నాయకులు ప్రశాంత్, నీలం మల్లేశం ఆవేదన వ్యక్తం




# పశుపోషణజాగ్రత్తలు తీసుకోవాలి

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

పెద్ద శంకరంపేట మండలం వీరోజ్ పల్లి గ్రామంలో పాడి రైతులు తమ పశువుల పెంపకం పోషణ లో తగు జాగ్రతలు తీసుకోవాలని పెద్దశంకరంపేట్ మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగార్జున పాటిల్ శుక్రవారం నాడు జిల్లా పశుఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో ఈరోజు విరోజ్ పల్లి గ్రామం లో నిర్వహించిన పశువైద్య శిభిరం లో అయన పాల్గొని పశువులకు గర్భస్త పరీక్షలు నిర్వహించి తగిన. మందులు అందజేశారు ఈ సందర్భంగా ఆ యన రైతులకు పశుపోషణ పై అవగాహనా కలిపిస్తూ పాడి పశువులు సకాలంలో ఎదకు వచ్చేలా మరియు చుడి కట్టేలా చూడాలని అన్నారు. మరియు ప్రతీ పశు వుకు వ్యాధి నిరోధక టీకాలు వేయించు కోవాలని దూడల పోషణ గురుంచి వివరించారు. ఈ సందర్బంగా శిభిరంలో 38పశువులకు గర్భస్థ పరీక్షలు 8 పశువులకు సాధారణ చికిత్సలు.3పశువులకు గార్భాదారణ టీకాలు.46 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి గోపాలమిత్ర జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశంగౌడ్ మహేశ్వర్ రెడ్డి పాడి రైతులు పాల్గొన్నారు



# ఫారెస్ట్ నర్సరీ కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 6**

కుమురం భీం అసిఫాబాద్ జిల్లాలో రెబ్బెన,తిర్యాణి,సీర్పూర్(%ు%)లోని పెదబండ ఫారెస్ట్ నర్సరీలలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు, శుక్రవారం రోజున కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డిఎఫ్ఓ కార్యాలయంలోని ఏవో వెంకటకృష్ణకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ గత తొమ్మిది నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే వారి కుటుంబాన్ని పోషించుకోలేక అప్పుల పాలవుతున్నారని అన్నారు.పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఫారెస్ట్ అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లిన రేపు,మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు, వేతనాలు చెల్లించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో డిఎఫ్ఓ కార్యాలయాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు. నర్సరీ కార్మికులకు కనీస వేతనం రోజు కూలి రూ.600 అలాగే ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని,ప్రతినెల 5వ తేదీ లోపు బ్యాంకు ద్వారా వేతనాలు చెల్లించాలని ,ప్రమాద భీమా 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫారెస్ట్ నర్సరీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.దివాకర్,ఉపాధ్యక్షుడు సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం సంఘమిత్ర,కార్మికులు శంకరమ్మ, మీనాక్షి, తార, నిర్మల తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళి

## హుజురాబాద్ బీజేపీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు...

**తెలుగు వెలుగు ప్రతి నిధి కరీంనగర్ డిసెంబర్ 6**

అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకుని హుజూరాబాద్ బీజేపీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు,అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో వారి విగ్రహానికి పూల మాల సమర్పించి ఘననివాళులు అర్పించారు...కార్యక్రమానికి దళిత మోర్చా అధ్యక్షులు బోరగాల సారయ్య,మాజీ సర్పంచ్ పోతుల సంజీవయ్య, ప్రధాన కార్యదర్శి వోడ్నాల విజయ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, నరాల రాజశేఖర్, పట్టణ ఉపాధ్యక్షులు యాంసాని శశిధర్, యాళ్ల సంజీవ రెడ్డి,పట్టణ ఓబీసీ మోర్చా అద్యక్షులు గంట్ల సంపత్,బూత్ అధ్యక్షులు దేవేంద్ర, రాపాక రాజు, కుసుమ సమ్మయ్య, మునిగంట్టి నాగరాజ్, శక్తి కేంద్ర ఇంఛార్జి పడారీ కొమురయ్య, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సొంతింటి కలను సాకారం చేస్తాం

## అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

## ధర్మబావి నిర్మాణానికి హామీ

## జగ్గయ్యపల్లి గ్రామ సందర్శనలో ఎమ్మెల్యే డాక్టర్ డా.కవ్వంపల్లి...

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6)**

ఇళ్లు లేని నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు.శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా మానకొండూర్ మండలం జగ్గయ్యపల్లి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి వారి చింతను తీరుస్తామన్నారు. తాగునీటి అవసరాలు తీర్చేందుకు సామూహిక మంచినీటి బావి (ధర్మ బావి) నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అలాగే గ్రామానికి కావల్సిన సౌకర్యాలు సమకూరుస్తానని, సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించారు. స్మశాన వాటిక (వైకుంఠ ధామం)కు సరైన దారి లేకపోవడం అంతిమ సంస్కారాల సమయంలో ఇబ్బందులకు గురికావల్సి వస్తున్నదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టి తీసుకు రాగా,ఆ ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. అంతేకాకుండా వీవో,కులసంఘాల భవనాలు,సీసీ రోడ్ల పనులను ఆయన పరిశీలించారు.కార్యక్రమంలో మానకొండూర్ మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మ్రి ఓదెలు యాదవ్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,ఎం.మల్లయ్య,ఆర్.తిరుమల్ రెడ్డి, కనుకం అశోక్,కోంద్ర సురేష్, దేవేంద్ర, మడుపు ప్రవీణ్ కుమార్, రామిడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి:

## చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

**శంకర్పల్లి మున్సిపల్ డిసెంబర్ 6 తెలుగు వెలుగు**

ప్రముఖ సంఘ సంస్కర్త అయిన డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి డిసెంబర్ 6వ తేదీ మహాపరి నిర్వాన్ దివస్ సందర్భంగా శుక్రవారం లిటిల్ స్టార్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డితో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ దళితుల జీవితాలను మెరుగుపరిచేందుకు కృషిచేసి వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. భారతదేశంలోని పేద మరియు అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ భారతీయ సమాజంలో ఆయన తీసుకువచ్చిన మార్పులను స్మరించుకుంటామని, మహాపరినిర్వాన్ దివస్ అతని న్యాయం సమానత్వం, న్యాయమైన విలువలను ప్రతిబింబించే సమయం ఇది నేటికీ భారతదేశాన్ని ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. అతని జీవితం గురించిన ప్రసంగం, కీలక మరింత సమానమైన మరియు న్యాయమైన సమాజాన్ని సృష్టించడానికి అతని అంకితభావాన్ని గుర్తు చేస్తాయని పేర్కొన్నారు. మహాపరినిర్వాన దివస్ అనేది భారత రాజ్యాంగ రూపశిల్పి, ప్రముఖ సంఘ సంస్కర్త అయిన డా. బాబాసాహెబ్ అంబేద్కర్ మరణించిన రోజును సూచిస్తుందని, డిసెంబర్ 6 19 56 న ఆ దినాన్ని మహాపరి నిర్వాన్ అనే పదానికి బౌద్ధ పరంగా గొప్ప నిర్మాణం అని అర్థం. ఇది జ్ఞానోదయం పొందిన క్షణాన అని విద్యార్థులకు తెలియజేశారు.కార్యక్రమంలో మున్సిపాల్టీ కమిషనర్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గాడిచర్ల గోవర్ధన్ రెడ్డి, లిటిల్ స్టార్ హై స్కూల్ కరస్పాండెంట్ సంజిత్ కుమార్, ప్రిన్సిపల్ స్వర్ణలత, కౌన్సిలర్లు చంద్రమౌళి, చాకలి అశోక్, గోపాల్, కో ఆప్షన్ నెంబర్ మహమూద్, వెంకట్ రెడ్డి, నసీరుద్దీన్, కావలి గోపాల్, శంకరయ్య, మణి గార్డెన్ శ్రీనివాస్, రామచందర్, కాశెట్టి మోహన్, చేకూర్త రాజేశ్వర్ గౌడ్ రఘునందన్ రెడ్డి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, ప్రవీణ్ చారి, శ్రీకాంత్, శిరీష, అర్చన పాల్గొన్నారు.



# టీడీపీ కేంద్ర కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

## బాబా సాహెబ్ కు ఘన నివాళ్లు అర్పించిన నేతలు

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

ఆర్థికవేత్త, న్యాయకోవిదుడు, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. బలహీన వర్గాల ఉన్నతికి, అట్టడుగు వర్గాల అభివృద్ధికి, భారతావని శ్రేయస్సుకోసం కృషి చేసిన మహ నీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర వహించి సమసమాజ స్థాపనకోసం అంబేద్కర్ చేసిన కృషి హర్షణీయమన్నారు. బహుజనుల భాగ్యవిధాతగా.. అంటరాని తనాన్ని నిర్మూలించి అందరికి సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం ఆదర్శనీయమన్నారు. ఇలాంటి గొప్ప నేతలను ఆదర్శంగా తీసుకొని.. సమాజంలో ఉన్న అసమానతలను నేటి యువత రూపుమాపాలని పిలుపునిచ్చారు. భారత దేశ రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప లిఖిత ర్యాజ్యాంగమన్నారు. ముస్లింలకు ఖురాన్, హైందవులకు భగవత్ గీత, క్రిస్టియన్లకు బైబిల్ లు పవిత్ర గ్రంథాలు అయితే భారత ప్రజలందరు ఆచరించే పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగమన్నారు. ఇటువంటి గొప్ప రాజ్యాంగంను రూపొందించిన అంబేద్కర్ కు భారత జాతి అంతా ఘన నివాళ్లు అర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు: ప్రభుత్వ సలహాదారు ఎమ్ఏ షరీఫ్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ అశోక్ బాబు, కౌన్సిల్ చీఫ్ విప్ పంచుమర్తి



అనురాధ, మాజీ మంత్రి పీతల సుజాత, ఎమ్మెల్యే గల్లా మాధవి, మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీదర్, ఛైర్మన్ లు ఆనం వెంకటరమణారెడ్డి, నీలాయపాలెం వియజ్ కుమార్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రహ్మం చౌదరి, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, టీడీపీ కేంద్ర కార్యాలయ ఇంఛార్జ్ హాజీ హసన్ బాషా, నేతలు కోడూరు అఖిల్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బి. శివసాంబరెడ్డి, ఎన్ ఆర్ ఐ వింగ్ కోఆర్డినేటర్ రాజశేఖర్, ధామోదర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించిన

### పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్.

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

పటాన్ చెరు నియోజకవర్గం నుండి నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులు :

సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీహరి గౌడ్, హనుమంతు అనిల్.పటాన్ చెరు అసెంబ్లీ ప్రెసిడెంట్ నవీన్ పటాన్ చెరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నరేష్ రెడ్డి, ఉమర్.పటాన్ చెరు అసెంబ్లీ జనరల్ సెక్రటరీలు శివ యాదవ్, కుమ్మరి శివకుమార్, అనిల్ గౌడ్.పటాన్ చెరు మండల ప్రెసిడెంట్ సంగమేష్,పటాన్ చెరు మండల వైస్ ప్రెసిడెంట్ ఇషాన్ సింగ్,జిన్నారం మండల్ ప్రెసిడెంట్ సురేష్ జిన్నారం వైస్ ప్రెసిడెంట్ గంగురాజు అమీన్ పూర్ మండల్ ప్రెసిడెంట్ ఆదిత్య వినాయక రెడ్డి అమీన్ పూర్ మండల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్ ఆర్ సి పురం మండల్ ప్రెసిడెంట్ సాయినాథ్ రెడ్డి గుమ్మడిదల మండల్ ప్రెసిడెంట్ రామచంద్ర గుప్త.



## మాణిక్ ప్రభు మందిరంలో భక్తులకు గురు చరిత్ర పుస్తకాలు అందజేత

### విగ్నేశ్వర ప్రతిష్ట ఉత్సవాలు.

తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్

దత్త జయంతి ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేటలోని మార్తాండ మాణిక్యప్రభు మందిరంలో శుక్రవారం విగ్రం రాజన్ గౌడ్ పలువురు భక్తులకు గురు చరిత్ర పుస్తకాలను ఆలయ కమిటీ బాధ్యుల సమక్షంలో పంపిణీ చేశారు. శనివారం నుండి ఆలయంలో భక్తులు గురు చరిత్ర. పుస్తక పఠనం వారం రోజులపాటు సప్తహ కార్యక్రమంలో భాగంగా పటించడం జరుగుతుందన్నారు. మాణిక్ ప్రభు మందిరంలో విఘ్నేశ్వరుడి ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలను సైతం నిర్వహించారు. ఆలయ పూజారులు రాయల కృష్ణ శర్మ. అభిలాష్ శర్మ వేద బ్రాహ్మణ పండితుల మంత్రచారాలతో విఘ్నేశ్వరుడి ప్రతిష్ట. భక్తులకు గురు చరిత్ర పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు పున్నయ్య. సర్వేశ్వర్. కాంతం. సత్యనారాయణ. రవి వర్మ హరికిషన్. సీతారామారావు దేశ్పాండే. సతీష్ గౌడ్. రామకృష్ణ. సాయి తేజ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## కంది మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు..

సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:-

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళ్ళు అర్పించేందుకు వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన సంగారెడ్డి రూరల్ పోలీసులు. ..అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని. ..ప్రజల పక్షణ ప్రభూత్వాన్ని ప్రశ్నిస్తామని కంది మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు...




## తెలియని మగ వ్యక్తి మృతి

తెలుగు వెలుగు ప్రతినిధి

నాడు రాత్రి అందజ 9 గంటల ప్రాంతంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు అందాజా 50 నుండి 60 సంవత్సరములు అను అతడు సదాశివపేట నుండి మోమిన్ పేట్ కు వెళ్లే రోడ్డు మార్గం ప్రక్కన మహబూబ్‌పాష దర్గా సమీపంలో అపస్మారక స్థితిలో మాట్లాడలేని పడి ఉండగా దారినవెళ్లేవారు చూసి 108 కి కాల్ చేయగా 108 వారు వచ్చి గుర్తు తెలియని వ్యక్తిని చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి కు తీసుకొని వెల్లగా అతను చికిత్స పొందుతు ఈరోజు తేదీ06.12.2024 నాడు ఉదయం ప్రభుత్వ ఆసుపత్రి నందు మరణించినాడు. అతడు తెల్లని గడ్డం మీసాలును కలిగి గులాబీ రంగు షర్ట్ ధరించి ఉన్నాడు. మృతదేహం సంగారెడ్డి మార్చురీ గది నందు కలదు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ కు ఘన నివాళి

### ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్

తెలుగు వెలుగు అదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 6

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సహచర అధ్యాపకులు మరియు సూపరిండెంట్ సీనియర్ అసిస్టెంట్లతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**అంబేద్కర్ ఐడియాలజీ అనుసరణీయం**

ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ, స్వతంత్ర భారతావనికి రాజ్యాంగాన్ని రచించిపెట్టిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు దక్కుతుందని అన్నారు. బ్రిటిష్ వారు మనల్ని పట్టిపీడిస్తున్న కాలంలోనే ఎన్నో బానిస సంకెళ్లను తెంచుకొని మరీ, ఎన్నెన్నో దేశాలు తిరిగి, ఆయా రాజ్యాంగాలను పరిశీలించి, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని మన దేశానికి అందించారని గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారా నేడు అన్ని వర్గాల ప్రజలు సమన్యాయం పొందుతున్నారని తెలిపారు. సర్వ మానవ సౌభ్రాతృత్వానికి బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచ దేశాల సైతం నేడు అంబేద్కర్ ఐడియాలజిని ఆదర్శంగా తీసుకుంటున్నాయని, అనుసరిస్తూ ముందుకు సాగుతున్నాయని వివరించారు. అలాంటి మహనీయుని బాటలో మనమంతా నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఆఫీస్ సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## జి. కె . ఆర్కిటెక్చర్ ఇంజనీర్ ఆఫీసును ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )

సదాశివపేట పట్టణంలోని %చీఎ% 65, శ్రీ మణి కంఠ షోరూం ఆపోజిట్ నందు నూతనంగా నిర్మించినటువంటి కర్ణాటి రెడ్డి మేస్త్రి చిన్న కుమారుడైన గణేష్ కుమార్ ఇంటి గృహ నిర్మాణానికి సంబంధించిన బిల్డింగ్ ప్లాన్స్, డిజైనింగ్, స్ట్రక్చర్, ఆర్కిటెక్, ఇంటీరియర్ అండ్ వెలివేషన్ కు సంబంధించిన కోర్సును లండన్లో పరిపూర్ణంగా నేర్చుకొని, ప్రస్తుతం సదాశివపేట పట్టణ మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు తమ యొక్క సేవలను అందించాలన్న లక్ష్యంతో జి. కె ఆర్కిటెక్ ఇంజనీరింగ్ ఆఫీసును స్థాపించారు. ఇట్టి ఆఫీసు ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి తన చేతుల మీదుగా ఈ ఆఫీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ వీరి పరిజ్ఞానంతో చిన్న స్థలంలోనైనా వీరు సూచించే చక్కటి డిజైన్లతో తమ సొంతింటి కల నెరవేర్చుకోవచ్చని వారు ప్రజలకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మద్దికుంట సర్పంచ్ ఆరిఫ్, రాజు, బోడగామ నాగభూషణం, బాంచ సతీష్, తాలెల్మ రాము మొదలగు వారు పాల్గొన్నారు.



## శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )

సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంఠ పురము ఆలయ ప్రాంగణంలో బోయిని చంద్రశేఖర్ గురు స్వామి (కౌన్సిలర్ ) ఏర్పాటు చేసిన 18 వ మహా పడి పూజా సందర్బంగా పులిమామిడి రాజును ఆహ్వానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పులిమామిడి రాజు తన అనుచర గళంతో శ్రీ అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి బోయిని చంద్రశేఖర్ గురుస్వామిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇట్టి పూజా కార్యక్రమంలో కొత్లాపూర్ శ్రీనివాస్, తిర్మల్, జనార్ధన్, రాకేష్, పవన్, రామ కృష్ణ, తాలెల్మ రాము, సోమ శంకర్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వేణుగోపాల స్వామి ఆలయ ప్రధాన ద్వార స్థాపన

### తమిళనాడు శిల్పులచే నిర్మాణం పనులు

### కృష్ణ శిలలతో ఆలయ నిర్మాణం ప్రత్యేక ఆకర్షణ

తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్



మండల కేంద్రమైన పెద్దశంకరంపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులలో భాగంగా శుక్రవారం నాడు ఆలయ ధర్మకర్తలు ఆలయ ప్రధాన ద్వార స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల చే ఈ కార్యక్రమానికి నిర్వహించారు. సుమారు 250 సంవత్సరాల చరిత్ర కలిగిన వేణుగోపాల స్వామి ఆలయం మంటపం మరియు గోపురం భాగం పాక్షికం గా దెబ్బతినడంతో ఆలయ ధర్మకర్తలు ఆలయాన్ని తొలగించి అదే స్థానంలో సుమారు రెండు కోట్ల వ్యయంతో తమిళనాడు శిల్పులచే పునర్నిర్మాణ పనులు చేపట్టాడు. తమిళనాడుకు చెందిన 15 మంది శిల్పులు ఆలయ నిర్మాణ పనుల్లో పాలుపంచుకుంటున్నారు ఈ ఆలయంనిర్మాణంలో పూర్తిగా ఆళ్లగడ్డ నుండి తెప్పించిన కృష్ణశిల నల్లరాతిని వాడి నిర్మాణం చేపట్టడం విశేషం, తమిళ నాడు శిల్పులు ఆ రాతిని తమ నైపుణ్యాన్ని చాటి అందంగా మలిచి ఆలయాన్ని సుందరంగా నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగానే బాలాలయం నిర్మించి దాంట్లో వేణుగోపాల స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి స్వామివారికి నిత్య పూజలతో పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి. వైకుంఠ ఏకాదశి నాడు ఆలయాన్ని సుందరంగా అలంకరించి ప్రతి ఏట పెద్ద ఎత్తున వేడుకలు జరుపుతున్నారు. ఆలయ ధర్మకర్తలు స్వర్గీయ శేషాచారి పంతులు గారి కుమారులు తమ భుజాలపై వేసుకొని సొంత నిధులతో ఆంయ పునర్ నిర్మాణ పనులను చేపట్టారు. నిర్మాణంలో అధిక భాగం పనులు పూర్తయ్యాయని వచ్చే ఉగాది నాటికి పూర్తి నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు.





# ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజలతో మంత్రుల ముఖాముఖి కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున కార్యక్రమానికి హాజరై మంత్రి జూపల్లికి పలు సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదులు అందజేశారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఫించన్లు, రెవెన్యూ, తదితర సమస్యలపై ప్రజలు దరఖాస్తులు అందజేశారు. దరఖాస్తులకు స్వీకరించినప్పుడు మంత్రి జూపల్లి ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో పాటు ఇతర సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వాటిని పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 103 దరఖాస్తులను మంత్రి ప్రజల నుంచి స్వీకరించారు.అంతకుముందు మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో ప్రజస్వామ్యం ఖూనీ అయింది. నిరంకుశంగా వ్యవహరించారు. బీఆర్ఎస్ ది కుటుంబ, అవినీతి పాలన. ప్రజల స్వేచ్ఛను హరించారు. ప్రతిపక్షంతో పాటు స్వపక్ష గొంతునొక్కారు. కానీ సీయం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ..ప్రజల అకాంక్షల మేరకు నడుచుకుంటుంది. ప్రజలిచ్చిన అవకాశాన్ని మేము సద్వినియోగం చేసుకుంటున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందర్నీ కలుపుకొని పోతున్నారు. మా ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవరిస్తుంది. మహత్మా జ్యోతిబాపూలే భవన్ తో పాటు జిల్లాల్లో ప్రజా వాణి ద్వారా ప్రజల వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరిస్తున్నాం. టీపీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించాక.. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు వారంలో ఒక రోజు మంత్రులు గాంధీ భవన్‌లో ఉండేట్లు ప్రజలతో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం ద్వారా సరికొత్త సంప్రదాయానికి నాంది పలికారు. గాంధీభవన్ లో కూడా పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజల సమస్యలు వింటున్నామని వివరించారు.బీఆర్ఎస్ నేతల అరెస్ట్ విషయంపై స్పందిస్తూ.. ప్రజాస్వామ్యంలో చట్టానికి ఎవరు అతీతులు కారని,చట్టం తన పని తాను చేసుకుపోతుందని వ్యాఖ్యానించారు. పిల్లలు తప్పు చేస్తే తల్లిదండ్రులు మందలించాలి గానీ, కేసీఆర్ ఫాం హౌస్ కు పరిమితమై... తన కొడుకు, అల్లుడిని పట్టించుకోవడం లేదని అన్నారు. గత బీఆర్ఎస్ పాలకుల మాదిరి నిరంకుశంగా వ్యవహరించడం లేదని స్పష్టం చేశారు. దర్నాలు చేసుకునే స్వేచ్ఛను ఇచ్చిందని, దాన్ని దుర్వినియోగం చేస్తే సహించేది లేదని చెప్పారు.ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తున్నామని, మా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, వారు ఎంత గీపెట్టిన ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదని వెల్లడించారు.




# విలేకరులపై దురుసుగా ప్రవర్తించిన జోగిపేట సీఐపై చర్యలు తీసుకోవాల్సిందే

**టియు డబ్ల్యు జే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా పర్యటనలో వెలుగు జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పట్ల దురుసుగా ప్రవర్తించిన జోగిపేట సిఐ అనిల్ కుమార్ పై, ఇతర పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీ యు డబ్ల్యూ జే(ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది.ఈ మేరకు జిల్లా కలెక్టర్ క్రాంతికి జిల్లా ఎస్పీ రూపేష్ కు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ సూచన మేరకు శుక్రవారం నాడు వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టీయుడబ్ల్యూజే-ఐజేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లా పౌరసంబంధాల అధికారి పిలుపుమేరకే జిల్లా కేంద్రం నుంచి జోగిపేట నుంచి ఇతర ప్రాంతాల నుంచి మంత్రి పర్యటనను కవర్ చేసేందుకు మీడియా ప్రతినిధులు తరలి వెళ్లారని ఆయన అన్నారు. అయితే ఫోటో జర్నలిస్టులు ఫోటోలు తీస్తున్నప్పుడు జోగిపేట సీఐ అనిల్ కుమార్ అడ్డుకోవడమే కాకుండా దుర్భాషలాడారని ఇదంతా వీడియోలో స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. వెలుగు ఫోటోగ్రాఫర్ కృష్ణ ఎంతగా నచ్చ చెప్పినప్పటికీ వినిపించుకోకుండా అక్కడ ఉన్న ఇతర పోలీస్ సిబ్బందిని కూడా రెచ్చగొట్టడం బయటికి తీసుకెళ్లండి అంటూ హుకుం జారీ చేయడం జరిగిందన్నారు మంత్రి పర్యటనకు బందోబస్తు కల్పించడంలో పోలీసులు ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారో,అదే ప్రోగ్రామ్ ను కవర్ చేసేందుకు జర్నలిస్టులు కూడా వచ్చారని పేర్కొన్నారు. తామే మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్టుగా, మీడియా ప్రతినిధులు పని లేక వచ్చినట్టుగా పోలీసులు వ్యవహరిస్తున్నారు తీరు దురదృష్టకరమని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో పోలీసుల వైఖరి ఇలాగే ఉంటే, కచ్చితంగా ప్రతిఘటిస్తామని, అదుపుచునా నిరసన తెలియజేస్తామని యాదగిరి హెచ్చరించారు.తమ సంఘానికి ఉద్యమాలు చేయడం, ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగట్టడం కొత్త కాదని ఆయన తెలిపారు. జాతీయ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ ఆధ్వర్యంలో తమ సంఘం జర్నలిస్టుల సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుందని తెలిపారు. అదే క్రమంలో జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేందుకు,జర్నలిస్టుల హక్కులను రక్షించేందుకు కూడా తమ సంఘం ముందుంటుందని వెల్లడించారు. జిల్లా ఎస్పీని కలిసినప్పుడు జిల్లా కలెక్టర్ ను కలిసినప్పుడు కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా తెలియజేశామని ఆయన వివరించారు. అవసరమైతే ఐక్యంగా ఉద్యమించడానికి తాము సిద్ధమన్నారు.తక్షణమే బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు మాట్లాడుతూ జోగిపేట సీఐ వైఖరిని తీవ్రంగా ఖండించారు. అంతకుముందు ఇదే సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులు పట్ల కూడా డిఎస్పీ, సిఐలు దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు పోలీసుల వైఖరి మారకపోతే, తమ సంఘం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. వెలుగు స్టాఫ్ రిపోర్టర్ అజిత్ మాట్లాడుతూ పోలీసుల వైఖరిని ఎండగట్టారు డిపిఆర్ఓ ఆహ్వానిస్తేనే సమావేశానికి వెళ్ళామని పోలీసులు బయటకు నెట్టి వేసిన తీరు దారుణంగా, అవమానకరంగా ఉన్నదని ఆయన విమర్శించారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ సిద్దిక్, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, రాష్ట్ర నాయకుడు అన్వర్, టీ యు డబ్ల్యు జే (ఐజేయు) నాయకులు మసూద్ ఖాన్, రవి, ఈశ్వర్ శ్రీను,పాండు, దేవిడ్ దండు ప్రభు,సత్య నారాయణ, యాదగిరి, సతీష్,మురళి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 65వ వర్ధంతి వేడుకలు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 65వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాజీవ్ నగర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు శివశంకర్ మాట్లాడుతూ దేశంలో రిజర్వేషన్లు సక్రమంగా అమలు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు అమలుతోనైనా బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని అంబేద్కర్ ఆశించారన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో నేటికీ ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభలను రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు కాని దయనీయ పరిస్థితి నెలకొనిందని అన్నారు. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 56 కార్పొరేషన్ల పేరుతో నాటకాలు ఆడిందని ఒక్క కార్పొరేషన్ కు కూడా నిధులు కేటాయించలేదన్నారు. ఆర్థికంగా చితికిపోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కార్పొరేషన్లను రాజకీయ పునరావాస కేంద్రాలుగా కాకుండా ఆయా వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కోసం అంబేద్కర్ రిజర్వేషన్లను అమలు చేశారన్నారు. నేడు దళితులు, పేదలు, అణగారిన వర్గాలు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితమేనని చెప్పారు. వైసిపి నాయకులు మాటల్లో దళితులపై ప్రేమను ఒలకబోస్తూ ఆచరణలో మాత్రం ఆమడ దూరంలో పెడుతున్నారన్నారు. చివరికి ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఒక్క దళితుడిని కూడా వేదికపైకి ఆహ్వానించకపోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. పిసిసి ఉపాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కేవలం ఓట్ల కోసమే నేటి పాలకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరును వాడుకుంటున్నారని ఆచరణలో మాత్రం ఆయన ఆలోచనలను పక్కన పెట్టేసారన్నారు. ఎన్నికల సమయంలో దళితుల ఓట్ల కోసం అంబేద్కర్ ఆశయాలు అమలు చేస్తామని చెప్పడం తప్ప ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా ఇన్చార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో దళితులపై జరిగినన్ని దాడులు మరెప్పుడు జరగలేదన్నారు. ఎన్డీఏ కూటమిలో అయినా బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలు అమలు కావాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రపంచ మేధావిగా గుర్తించబడ్డ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అర్థం చేసుకొని అమలు చేసే దేశంలో అసమానతలు తొలగిపోతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జ్యోతిశ్వర్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బోయన నరేంద్ర బాబు తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి గోపి, ఉపాధ్యక్షుడు చింతగొడుగుల గోపి, తిరుపతి ఎస్సి విభాగం అధ్యక్షుడు మోహన్, నాయకులు బీ మణి, మహమ్మద్, షాజహాన్, మురళి, ఎస్.మణి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో హెూం గార్డ్స్ అధికారులు, పోలీస్ అధికారులతో కలసి పని చేయాలి.

**- జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి,**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

హెూంగార్డ్స్ రైజింగ్ డే (%ణజుజ% 06) సందర్భంగా ఈ రోజు జిల్లా ఎస్పీ గారు జిల్లా పోలీస్ కార్యాలయం లో కేక్ కట్ చేసి హెూం గార్డ్స్ రైజింగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా లోని హెూం గార్డ్స్ అధికారులతో కలసి హెూం గార్డ్స్ రైజింగ్ డే కార్యక్రమంలో పాల్గొనడం చాల ఆనందంగా ఉంది. శాంతి భద్రత పరిరక్షణలో పోలీస్ అధికారులతో కలసి విధులు నిర్వహిస్తున్న హెూం గార్డ్స్ అధికారులకు అభినందనలు. జిల్లా పోలీస్ శాఖలో ఒక భాగమై,పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హెూంగార్డ్ ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. వర్షాకాలం లో వాగులు ప్రవహించినప్పుడు, ఎన్నికల సమయంలో మరియు రోజువారీ విధులలో హెూంగార్డ్ ఆఫీసర్స్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించారని వారి సేవలను .హెూంగార్డ్స్ ఆఫీసర్స్ యొక్క సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని తెలిపారు.పోలీస్ మరియు హెూం గార్డ్స్అధికారులు ఒక కుటుంబం లాగ కలసి పని చేస్తూ, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించుదాం. హెూం గార్డ్స్ అధికారులకు ఏదైనా ఇబ్బంది ఉంటే నేరుగా వచ్చి కలవాలని, ప్రతి ఒక్క హెూం గార్డ్ అధికారి తమ కుటుంబం పట్ల బాధ్యత ఉంటూ, తమ తమ ఆరోగ్యాల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ గారు తెలిపారు.అనంతరం ఎస్పీ గారు జిల్లాలో ఉత్తమ సేవలు అందిస్తున్న ముగ్గురు హెూం గార్డ్ అధికారులకు శాలువాతో సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ %ఙు% హన్మంత్ రావు గారు, %=x% డేవిడ్, అంజాత్ పాషా గార్లు, %=x% లు, జిల్లా హెూం గార్డ్స్ ప్రెసిడెంట్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర హెూం గార్డ్స్ ఆర్గనైజర్ చంద్ పాషా గార్లు, జిల్లా లోని హెూం గార్డ్స్ అధికారులు తదితరులు పాల్గొనడం



# పోలీసు కానిస్టేబుల్ చెన్నేశ్వరి కుటుంబానికి రూ. 21 లక్షల భీమా చెక్కు అందజేసిన

**ఎస్బిఐ లైఫ్ సంగారెడ్డి డివిజనల్ మేనేజర్ ఎ పవన్ కుమార్**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నారాయణఖేడ్ : ఇటీవల మరణించిన పోలీసు కానిస్టేబుల్ చెన్నేశ్వరి కుటుంబానికి రూ. 21 లక్షల భీమా చెక్కును ఎస్బిఐ లైఫ్ సంగారెడ్డి డివిజనల్ మేనేజర్ ఎ పవన్ కుమార్ అందజేశారు.నిజాంపేట పోలీసుస్టేషన్ లో పని చేస్తున్న పోలీసు కానిస్టేబుల్ చెన్నేశ్వరి కొన్నిరోజుల క్రితం డెలివరి సమయంలో కవల పిల్లలకు జన్మనిచ్చి మరణించింది. ఆమె స్వగ్రామం సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ మండలం హంగిర్గ(కె). ఆమె నిజాంపేట్ లో పోలీసుకానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న క్రమం లో ఎస్బిఐ లైఫ్ లో స్మార్ట్ స్వధన్ పాలసీ ని సంవత్సరానికి ?32,000 రిటర్న్ ఆఫ్ టర్మ్ పాలసీ తీసుకున్నారు. ఇటీవల ఆమె ప్రసవ సమయం లో మరణించడం తో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.21లక్షల భీమా ఆమె భర్త వికాస్ ఆకాష్ కు చెక్కు అందించారు. ఈ కార్యక్రమం లో సంగారెడ్డి ఎస్బిఐ లైఫ్ డివిజనల్ మేనేజర్ ఎ పవన్ కుమార్ తో పాటు నారాయణఖేడ్ బ్రాంచి మేనేజర్ పీవీ సాయి కిషోర్, డెవలప్మెంట్ మేనేజర్లు దత్తరెడ్డి, గోపాల్,జె పండరి, లైఫ్ మిత్ర నిరంజన్ పాల్గొన్నారు.



# ఫింగర్ ప్రింట్ బ్యూరో లో ఏ.ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న పింకీ కుమారికి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి..

**జిల్లా ఎస్పీ గారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు..**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి సంగారెడ్డి**

ఈ సందర్భంగా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్ గారు మాట్లాడుతూ.. 2020 తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక మండలి చేపట్టిన నియామకాలలో పింకీ కుమారి ఫింగర్ ప్రింట్ బ్యూరో లో ఏ.ఎస్ఐ గా నియమకమై, సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖలో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహించడం జరిగింది. గౌరవ తెలంగాణ రాష్ట్ర డిజిపి, సి.ఐ.డి, శిఖాగోయల్ ఐపియస్ గారు రాష్ట్ర వ్యాప్తంగా 18- మంది ఫింగర్ ప్రింట్ ఏ.ఎస్ఐ లకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు వెలువరిచారు అన్నారు. పదోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుందని, సర్వీసులో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షిస్తున్నానని, పదోన్నతి పొందిన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అణగారిన వర్గాల బానిసత్వ సంకెళ్లను తెంచిన యోధుడు అంబేద్కర్

**సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్....**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6)**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని , అణగారిన వర్గాల బానిస సంకెళ్లను తెంచిన యోధుడు , సమ సమాజ నిర్మాణ దర్శనికుడు అంబేద్కర్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం అంబేద్కర్ దేశానికి గొప్పదైన రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు. . దేశ పాలకులు అంబేద్కర్ రాజ్యాంగమే బాటలు వేసిందన్నారు.వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు బిజెపి ఎంతో కృషి చేసిందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆ దిశగా విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తరతరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని బలోపేతం చేసే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను , స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జాన పట్ల స్వామి, దండు కొమరయ్య, రాగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# దిగొచ్చిన యోగి సర్కార్

**జైల్లో పెట్టిన రైతులు విడుదల**

**నోయిడాలో రైతుల భారీ ఆందోళన**

**నిరంకుశత్వంపై గొంతెత్తిన రైతాంగం అవసరమైతే ఢిల్లీకి వెళ్తాం : ఎస్‌కేఎం నేతలు**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

న్యూఢిల్లీ యూపీలోని రైతు వ్యతిరేక యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, వృద్ధుల మీద పోలీసుల దౌర్జన్యంపై రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. యోగి సర్కార్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా బుధవారం గ్రేటర్ నోయిడాలోని యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై జీరో పాయింట్ వద్ద భారీ మహాపంచాయత్‌ను నిర్వహించారు. డిమాండ్లన్నీ సాధించే వరకు నోయిడా-ఢిల్లీ హైవేలోని దళిత్ ప్రేరణ స్థల్ వద్ద పగలు, రాత్రి ఆందోళన కొనసాగించాలని మహాపంచాయత్ నిర్ణయించింది. శాంతియుతంగా నిరసన తెలిపే వారి ప్రాథమిక హక్కును ఉల్లంఘించి మంగళవారం జైలులో పెట్టిన 160 మంది రైతులందరినీ విడుదల చేయాలని యోగి సర్కారును డిమాండ్ చేసింది. 16 గంటల తర్వాత రైతు నేతలు, రైతులు, మహిళలు విడుదలయ్యారు.జైలు నుంచి విడుదలైన రైతులకు మహాపంచాయత్ ఘన స్వాగతం పలికింది. రైతు నేతలను భుజాలపైకి ఎక్కించుకుని రైతులు వేదిక వద్దకు తీసుకెళ్లారు. విడుదలైన రైతు నాయకులు డాక్టర్ రూపేష్ వర్మ, సుఖ్‌బీర్ ఖలీఫా, సునీల్ ఫౌజీ తదితరులు మహాపంచాయత్‌లో ప్రసంగించారు. ఏ అధికారినీ నమ్మొద్దనీ, అధికారులు రైతులను మోసం చేశారని విమర్శించారు. ఏడు రోజుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చి, రైతులను అరెస్టు చేసి జైలుకు పంపారని విమర్శించారు. రైతులకు అనుకూలంగా 10 శాతం ప్లాట్లు, భూ సేకరణ వల్ల కలిగే అన్ని ప్రయోజనాలు ఇవ్వాలని, అంతకంటే తక్కువ రైతులకు ఆమోదయోగ్యం కాదంటూ హైపవర్ కమిటీ చేసిన సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే మళ్లీ ఢిల్లీకి వెళ్తామని స్పష్టంచేశారు.ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్ మాట్లాడుతూ.. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులను అరెస్టు చేయడం ప్రభుత్వ అణచివేత విధానమనీ, రైతులను అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం రైతుల మనోధైర్యాన్ని విచ్ఛిన్నం చేయలేదని స్పష్టం చేశారు. అమాయక రైతులను చిత్రహింసలకు గురిచేస్తూ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రతిష్టను పోలీసులు దిగజార్చారని విమర్శించారు. రైతుల పిల్లలు దిక్కులేని వారయ్యారన్నారు. "రైతులు తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు ఇప్పుడు ఢిల్లీతోపాటు లక్నో వెళ్లాల్సి ఉంటుందా? తిండి పెడుతున్న అమాయక రైతులను జైల్లో పెట్టి అణచివేత ధోరణిని ప్రదర్శించారు. దీనిని ఎంతమాత్రమూ సహించేది లేదు" అని అన్నారు.రైతులతో అధికారుల చర్చలు బుధవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఏడీఎం అతుల్ కుమార్, యమునా అథారిటీ ఓఎస్‌డీ శైలేంద్ర సింగ్, అదనపు పోలీసు కమిషనర్లు శివహర్మీనా, బబ్లూకుమార్ రైతులతో చర్చలు జరిపేందుకు పంచాయతీ స్థలానికి చేరుకున్నారు. అయితే రైతులు తమ సహచరులను బేషరతుగా జైలు నుంచి విడుదల చేయాలనీ, అప్పుడే చర్చలని స్పష్టం చేశారు. అప్పటి వరకు ఎటువంటి చర్చలుండవని స్పష్టం చేశారు. రైతుల పట్టుదలను చూసి పోలీసు యంత్రాంగం గంట సమయం కావాలని కోరింది. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో రైతు నేతలు పవన్ ఖతానా, సుఖ్ బీర్ ఖలీఫా, డాక్టర్ రూపేష్ వర్మ, సునీల్ ఫౌజీ, వికాస్ ప్రధాన్, అమన్ ఠాకూర్, బాబీ నగర్,




సుభాష్ చౌదరిలను జైలు నుంచి విడుదల చేసి పంచాయతీ స్థలానికి చేరుకున్నారు. పంచాయతీకి చేరుకోగానే రైతుల్లో ఉత్సాహం నింపింది. ఘనస్వాగతం పలికిన కార్యకర్తలు నాయకులను భుజాలపై ఎక్కించుకుని మహాపంచా%య%త్ స్థలం చుట్టూ ప్రదక్షిణలు చేసి రైతులకు అనుకూలంగా నినాదాలు చేశారు.రైతులను అడ్డుకున్న పోలీసులు మహాపంచాయత్‌కు రాకుండా చాలా చోట్ల పోలీసులు రైతులను అడ్డుకున్నారు. బిస్రఖ్ ప్రాంత రైతులను దారిలో ఆపారు. ఎన్‌టీపీసీ నుంచి వస్తున్న రైతులను దాద్రిలో నిలిపివేశారు. కొంత మంది రైతులను చక్రసేన్‌పూర్ వద్ద అడ్డుకున్నారు. ఎస్‌కేఎం నేత రాకేశ్ తికాయత్‌ను అలీగఢ్‌లో పోలీసులు అడ్డుకున్నారు.నిరంకుశత్వంపై ప్రజాస్వామ్యం విజయం :1 ఎస్‌కేఎం యూపీ రైతులను సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కేఎం) హృదయపూర్వకంగా అభినందించింది. బీజేపీ నేతృత్వంలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం లో నిరంకుశ పాలనపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమని ఎస్‌కేఎం వివరించింది. యూపీ రైతుల సమిష్టి బలం, ధృఢనిశ్చయాన్ని ప్రదర్శిస్తూ నిర్వహించిన మహాపంచాయత్ దేశవ్యాప్తంగా ప్రజ లకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నది. మహాపంచాయత్‌కు రాకుండా ఎస్‌కేఎం నాయకుడు రాకేశ్ తికాయత్‌ను అడ్డుకున్నారు. ఆయన ప్రాథమిక హక్కులను తీవ్రంగా ఉల్లంఘించిన యూపీ పోలీసుల చర్యలను ఎస్‌కేఎం తీవ్రంగా ఖండించింది. నిరసనలు నిషేధించలేదనీ, రాజ్యాంగం ప్రకారం నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుని ప్రాథ మిక హక్కు అని పేర్కొన్నది. యూపీ పోలీసులు రాకేశ్ తికాయత్‌ను వెంబడించి, నేరస్థుడిగా లేదా తీవ్రవాదిగా నిర్బంధించడం అభ్యంతరకరమనీ, ఇది తప్పుడు పద్ధతి అని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్య నిరసనను నేరపూరిత చర్యగా పరిగణించడం ప్రజాస్వామ్యాన్ని, స్వాతంత్ర్యాన్ని నాశనం చేస్తుందని పేర్కొన్నది. ఐక్య రైతు ఉద్యమం యూపీలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ నిరంకుశ పోకడలను తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించింది.

# యోగ మానవ జీవన వేదం

**జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కాసిం బెగ్**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ సహకారముతో "ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో" భాగంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కాసిం బెగ్ మాట్లాడుతూ యోగ మానవ జీవన వేదమని, ప్రతిరోజు యోగ మరియు ప్రాణాయామము చేయడం వల్ల శారీరిక ఆరోగ్యముతో పాటు మానసిక వికాసము కూడా కలుగుతుందని తెలిపినారు. ప్రపంచానికి యోగాలో భారత దేశము గురువని, అందుకే ప్రతి సంవత్సరం జూన్లో ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నామని, యోగ వల్ల ప్రపంచంలో భారత కీర్తి ప్రతిష్టలు పెరగడమే కాకుండా భారత ప్రజల యొక్క జీవన విధానాన్ని ప్రపంచ ప్రజలు అనుసరించడానికి అవకాశం ఏర్పడిందని, ప్రపంచంలో అనేక దేశాలు భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, యోగా వంటి వాటిని అనుసరించడానికి ప్రయత్నం చేస్తున్నారని, అది మన భారతదేశానికి గర్వించదగిన విషయమని తెలిపినారు. భారతదేశ పూర్వికులు భారతీయులకు అందించిన ఒక అపూర్వమైన శక్తి ,మానవ జీవితాన్ని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి కావలసిన ఒక శక్తివంతమైన ఆయుధము యోగా అని తెలిపినారు.యోగా అనేది ఆరోగ్యకరమైన మనస్సును లక్ష్యంగా చేసుకొని నిర్వహించే జీవన విధానం అని, ప్రతిరోజు యోగా చేయడం వల్ల శరీరానికి రక్తప్రసరణ సక్రమంగా జరిగి రక్తపు పోటు తగ్గించడానికి అవకాశం ఉందని, దీనివల్ల శరీరము మరియు మనసును అదుపులో పెట్టుకుని సక్రమ జీవన విధానాన్ని మనము అనుసరించడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపినారు.కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులచే యోగా మరియు ప్రాణాయామాన్ని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశ్విని చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అనిత అబ్రహం, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వాణి, ఇతర సీనియర్ అత్యాపక బృందము మరియు అధ్యాపకేతర బృందము, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరపాలని నిర్ణయం

**సోనియా గాంధీ లేనిదే తెలంగాణ లేదు**

**బి. ఆర్. ఎస్ పదేళ్లలో ఇచ్చిన ఉద్యోగాలు..**

**కాంగ్రెస్ ఏడాది లో ఇచ్చింది**

**అధికారం కోల్పోయిన కేటీఆర్ లో అహంకారం తగ్గలేదు**

**బిఆర్ఎస్‌లో కేసీఆర్, కేటీఆర్ మాత్రమే మిగిలే పరిస్థితి**

**కిషన్ రెడ్డి కిస్మత్ రెడ్డి లా మారిపోయారు**

**కిషన్ రెడ్డి తెలంగాణ కు చేసిన మేలు ఏంటి..**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ జన్మదినొత్సవాన్ని డిసెంబర్ 9 వతేదిన రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరపాలని నిర్ణయించినట్లు టీపీసీసీ అధ్యక్షుడు ,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.మాజీ సీఎం కెసిఆర్ ను ఉత్సవాలకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇది రాష్ట్ర ప్రజల పండుగని.. ఇందులో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సోనియా గాంధీ లేనిదే తెలంగాణ లేదని అన్నారు. శుక్రవారం మహేష్ గౌడ్ గాంధీభవన్లో మీడియాతో మాట్లాడారు.రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలు అర్పించింది. కేటీఆర్ తెలంగాణ కోసం ఏం త్యాగం చేశారు. సీఎం రేవంత్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. బి. ఆర్. ఎస్ పదేళ్లలో ఇచ్చిన ఉద్యోగాలు.. కాంగ్రెస్ ఏడాది లో ఇచ్చింది.

**పగటి కలలు..**

అధికారం కోల్పోయిన కేటీఆర్ లో ఏమాత్రం అహంకారం తగ్గలేదని మహేష్ గౌడ్ మండిపడ్డారు. ఇప్పటికైన కేటీఆర్ పగటికలలు కనడం మానేయాలని హితువు పలికారు. బిఆర్ఎస్ హయంలో లక్షల కోట్లు దోపిడీ జరిగింది.. ఇక ఆపార్టీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.కాంగ్రెస్ పార్టీ పెడుతున్న విగ్రహం తెలంగాణ ను ప్రతిబింబించే విధంగా ఉందని..ఆనాడు బిఆర్ఎస్ పెట్టిన విగ్రహం దొరకు ప్రతిబింభంగా ఉందని ఎద్దేవ చేశారు.దేశం లో అతి తక్కువ సమయం లో ఎక్కువ దోచుకుంది కెసిఆర్ కుటుంబం మాత్రమేనని అన్నారు.



సీఎం రేవంత్ పాలనలో ఎలాంటి నిర్భంధం లేదని.. ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ గా నిరసన తెలుపుకునే అవకాశం ఉందన్నారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లి ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదన్నారు. బిఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుతో.. తండ్రి కొడుకు లు తప్ప ఎవరు ఆపార్టీలో మిగిలే పరిస్థితి లేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కౌశిక్ రెడ్డి వాడిన భాష సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని.. చట్టం ఎవరికి చుట్టం కాదని టీపీసీసీ చీఫ్ వెల్లడించారు.

**కిస్మత్ రెడ్డి..**

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కిషన్ రెడ్డి.. కిస్మత్ రెడ్డి లా మారిపోయారని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కిషన్ రెడ్డి తెలంగాణకు చేసిన మేలు ఏంటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మూసి గురించి మాట్లాడే బీజేపీ నేతలు.. సభర్మతి గురించి ఎందుకు మాట్లాడటం లేదని? అక్కడ పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదని గుర్తు చేశారు. పేదలకు గురించి మాట్లాడే అర్హత బీజేపీ నేతలకు లేదని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## మహిళలకు లక్షాధికారులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 06**

నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయం లో ఈరోజు ప్రజాపాలన - ప్రజా విజయోత్సవ లలో భాగంగా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని మహిళలకు మహిళా స్వయం సహాకార సంఘాలకు ఒక్క కోటి రూపాయలను రుణాలుగా ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్నా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని మరియు మహిళలకు డ్వాక్రా రుణాలను ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు ఆలాగే మహిళలు అన్ని రంగాల్లోను ముందుకు సాగాలని మరియు ఈ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు అనేక పథకాల ద్వారా వారికి మేలు చేస్తున్నాం అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారితో పాటు మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్ మరియు మున్సిపల్ ఛైర్మెన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్,మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్,మరియు వివేకానంద, హామండ్లు,సద్దాం,రాజేష్,తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ పాలన కాదు... రాబందుల పాలన

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఫైర్ ...**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళ్ళు అర్పించేందుకు వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి నియంతృత్వ పాలనకు నిలువుటద్దం...రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించే స్వేచ్ఛ లేదా...రాష్ట్రంలో ఎమర్జెన్సీ కొనసాగుతుందని మండిపడ్డారు...ముందస్తు అదుపులో తీసుకున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు డిమాండ్ చేశారు...



## రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డా. బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఫోరమ్ నాయకులు

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డా. బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఫోరమ్ నాయకులు.భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న ప్రపంచ మేధావి డా. బి ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా పోతిరెడ్డిపల్లి శిల్ప వెంచర్, అంబేద్కర్ కాలనీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు అంబేద్కర్ కాలనీ వాసులు. ఇట్టి కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్,మహేంద్ర ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్ సహా కార్యదర్శి గడ్డం పాండు రంగం, కార్యవర్గ సభ్యులు సాయి వరాల అంబేద్కర్ కాలనీ వాసులు బర్ల శంకర్, విట్టల్, ఎలీషా, రాములు, సంగన్న, నరేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.





# హెూంగార్డ్స్ సేవలు ఎనలేనివి

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి.**

**ఘనంగా 78వ హెూంగార్డ్స రైసింగ్ డే..**

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రొబేషనరి ఐపీఎస్, యాదవ్ వసుంధర ఫారేబి.**

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6)**

హెూంగార్డ్ ల సేవలను గుర్తు చేసుకునేందుకు గాను ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా డిసెంబర్ 6వ తేదీన హెూం గార్డ్స్ రైసింగ్ డే ని జరుపుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.కరీంనగర్ కమీషనరేట్ నందు శుక్రవారంనాడు ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలోని అన్నీ విభాగాల్లో హెూంగార్డులు సేవలు అందిస్తున్నారన్నారు. కరీంనగర్ కమీషనరేట్ నందు ముఖ్యంగా బ్లూ కోల్ట్స్ , ట్రాఫిక్ , శాంతి భద్రతల విధులు, నైట్ పెట్రోలింగ్ లతో పాటు కమీషనరేట్ లో దాదాపు హెూం గార్డులు పనిచేయని విభాగం లేదన్నారు. గడిచిన అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలలో కూడా వారికీ కేటాయించబడిన విధులు చాలా అద్భుతంగా నిర్వహించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.యూనిఫామ్ ధరించాక అందరం సమానమని , క్షేత్ర స్థాయిలో హెూం గార్డ్ లే ఎక్కువ ప్రజలకు అందుబాటులో ఉంటారని కావున క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కమీషనరేట్ వ్యాప్తంగా వారికి కేటాయించబడిన విధుల్లో ప్రతిభ కనబరచిన 15 మంది హెూంగార్డులను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలు అందజేసి అభినందించారు.. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, రిజర్వు ఇన్స్పెక్టర్లు మోడెం సురేష్ (హెూం గార్డ్స్), శ్రీధర్ రెడ్డి (సంక్షేమం) లతో పాటు ఇతర అధికారులు ,హెూంగార్డులు,సిబ్బంది పాల్గొన్నారు.




## జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

శుక్రవారం సంగారెడ్డి మహిళ పోలీస్ స్టేషన్ ను కిశోర బాలికలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని కే లలిత కుమారి మాట్లాడుతూ బాలికలు శిశు సంక్షేమ శాఖ నుంచి అందిస్తున్న సేవలను మరియు అవగాహన కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం అని తెలియజేశారు సరైన పోషకాహారం తీసుకుని మంచి ఆరోగ్యంతో పాటు విద్యను అభ్యసించి ఉన్నత అభివృద్ధి సాధించాలని సూచించారు.హెల్ప్ లైన్ నెంబర్స్ 1098 ,181 ని అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకోవాలి అని తెలియజేశారు. ఇదే కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ ప్రమీల మాట్లాడుతూ వారు చేస్తున్న సేవలను మరియు చట్టాలను ,శిక్షలను వివరించారు.18 సంవత్సరాలలోపు బాల బాలికలు విద్య మీద దృష్టి పెట్టాలి అని సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా వుండాలి అని తెలియ జేశారు.100 నెంబర్ నీ ఉపయోగించుకోవాలి అని సూచించారు. భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ సునీత బాయ్, జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయ కర్త పల్లవి , సఖి %జూా% కల్పన, స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు,భరోసా సమన్వయ కర్త దేవా లక్ష్మి,పోలీస్ ఉమెన్ శాఖ సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు అదే విధంగా జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని కె లలిత కుమారి మరియు విద్యార్థినులు భరోసా సెంటర్ సందర్శించారు



## ఖేడ్ లో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం పాల్గొన్నా

**ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 06**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని రాజీవ్ చౌక్(చౌరస్తా) లో ఈరోజు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి గారు మరియు పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ గారు లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఏస్.సి (డాక్టరేట్)పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించారు అని అన్నారు అలాగే న్యాయ సామాజిక ఆర్థిక శాస్త్రాల్లో పరిశోధనలు చేశాడు మొదట్లో న్యాయవాదిగా అధ్యాపకుడిగా ఆర్థికవేత్తగా పనిచేశారు,భారత దేశ రాజ్యాంగ స్థాపన కోసం ఆయన కృషి చేశారు అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు రమేష్ చౌహాన్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,గుండె రావు పాటిల్, ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్లు, శంకర ముదిరాజ్, గైనీ సాయిలు,కిషన్ నాయక్ బాబురావు అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు



# మాజీ ఎమ్మెల్సీ, బుద్దా వెంకన్న విలేకరుల సమావేశం వివరాలు

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**



పరువులేనటువంటి విజయశాంతిరెడ్డి.. ప్రచురించలేనటువంటి విజయశాంతి రెడ్డి.. కనీసం మానవ విలువలు తెలియనటువంటి విజయశాంతిరెడ్డి.. ఆయన పరువునష్టం దావా వేస్తాడట! చంద్రబాబు గారిమీద!.. ఢిల్లీలో కారుకూతలు కూస్తున్నారు. విజయశాంతిరెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు... పిచ్చిపిచ్చిగా కులాలను చంద్రబాబు గారికి అంటగట్టడం మానుకో. మీకు, మీ నాయకుడికి కుల పిచ్చి ఉంది గానీ, మా నాయకుడు కులం అనే దానిని దగ్గరకు కూడా రానీయడు. ఈ వేళ మీరు ఏ కమ్మజాతి గురించి మాట్లాడుతూ కెవిరావు కమ్మ, ఈయన కమ్మ అని నువ్వు మాట్లాడావో ఒకసారి కులాల గురించి వివరిస్తా. మీరు, మీ నాయకుడు కమ్మ ద్వేషి. మా నాయకుడు ఏ కులానికీ ద్వేషి కాడు. కాబట్టే ఈవేళ చంద్రబాబు గారి కేబినెట్లో నలుగురికి రెడ్లకు ఇచ్చారు.. నలుగురు కమ్మవారికి ఇచ్చారు, నలుగురు కాపులకు ఇచ్చారు, నలుగురు దళితులకు ఇచ్చారు, 11 మంది బీసీలకు ఇచ్చారు. ఈ వేళ చంద్రబాబు గారికి కులం అంటగట్టడం వల్ల, చెల్లిపోకపోతే అన్న మాటకు మూల్యం చెల్లించకతప్పదు. మీ మీద నేను క్రిమినల్ కేసు పెడుతున్నాను. నీ దమ్మో, నా దమ్మో, నువ్వో.. నేనో తేల్చుకుందాం.. నీకు, నాకు గత ఐదు సంవత్సరాలుగా ట్విట్టర్లో, ఎక్స్లో వార్ జరుగుతూ ఉన్నది. లేదంటే నువ్వు మాట్లాడితే నేను మాట్లాడేదో ఉండేది. కానీ గురువారం నువ్వు మాట్లాడిరది హద్దుదాటి మాట్లాడావు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి కులాన్ని అంటగట్టడమే కాకుండా నాలున్నర సంవత్సరాల లోపు ఆయన చనిపోకపోతే నేను జైలుకు పంపిస్తానని చెప్పడమనేది చంద్రబాబు గారి అభిమానులుగా మాకు చాలాబాధ కలుగుతున్నది. ఆయన నిండునూరేళు జీవిస్తారు. నిండు నూరేళ్లు ఆంధ్రప్రదేశ్ను పరిపాలిస్తారు. నువ్వు ఆయన చెల్లిపోతే అన్నదానికి మేము ఎంత బాధపడుతున్నామో మాకు తెలుసు.పరువు లేనివాడివి నువ్వు, పరువునష్టం దావా ఏమి వేస్తావు? పదహారునెలలు నీవు జైలులో ఉన్నావు. నీకెక్కడ పరువు ఏడ్చింది? నీకు పరువు అనేది ఉందా? పరువులేని విజయశాంతిరెడ్డి... ఆ మధ్య శాంతి రెడ్డి భర్త మీడియా ముందుకు రాగానే ఫ్రస్టేషన్లో ప్రెస్లో ప్రెస్వాళ్లను నానా మాటలు మాట్లాడి ఒక రెండు మూడు నెలలు బయటికి రాలేదు. మళ్లీ ఈవేళ వచ్చావు. కాకినాడ సెజ్పోర్ట్ ను రెండున్నర దశాబ్దాల క్రితం ఎంతో కష్టపడి పెట్టారు. దానిని కెవి రావు అభివృద్ధి చేశారు. ఆయన భార్య బిడ్డలని చంపేస్తానని బెదిరించి బలవంతంగా లాక్కున్నారు. అదేమిటంటే ఆరోజు కేసు పెట్టవచ్చు కదా? ఈవేళ పెట్టడమేమిటి? అని అంటున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా ఏ పారిశ్రామిక వేత్త అయినా కేసు పెట్టాడా? కేసు పెట్టిన దాఖలాలు ఉన్నాయా? ఎంతో మంది ఆస్తులను మీరు ఆక్రమించుకున్నారు.. చంపేస్తామని బెదిరించి ఆక్రమించుకున్నారు. మీరు ఎన్నికలకు ముందు వివేకానంద రెడ్డిలాంటి వ్యక్తిని గొడ్డలితో నరికి చంపి మొదట ఈ విజయశాంతి రెడ్డే అక్కడకు వెళ్లి గుండెపోటుతో మరణించాడని చెప్పాడు. సొంత బాబాయిని నాలుగైదు సార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా చేసినటువంటి వ్యక్తినే మీరు సాధారణ వ్యక్తులను చంపినట్లు చంపితే ఇక పారిశ్రామిక వేత్తలు వైసీపీ ప్రభుత్వంలో ఎలా భయపడతారో.ఎంతో మందికి ఉద్యోగావకాశాలు కల్పించిన ఒక పారిశ్రామిక వేత్త కెవి రావును ఒక బ్రోకర్ అని అంటాడు ఈ బ్రోకర్ విజయసాయిరెడ్డి. వీడు బ్రోకర్. నీకు ఏ రాజకీయ నేపథ్యం ఉందని రెండుసార్లు రాజ్యసభ ఇచ్చారు. నువ్వు చేసేది బ్రోకర్ పని. కాబట్టే ఇచ్చారు. కె.వి. రావు, చంద్రబాబు గారు ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులని అందుకే వారిద్దరూ కలిశారని అంటున్నావు. నీ వైసీపీ ప్రభుత్వంలో మీరు చేసిన అన్యాయాలను ఆరోజు ఎదిరించలేక ఈవేళ అనేక మంది మీడియా ముందుకు వచ్చి మా పొలాలు లాక్కున్నారు.. మా బిజినెస్లను లాక్కున్నారని టీడీపీ ప్రభుత్వం వచ్చాక చెబుతున్నారు. ఆ రోజు మీకు భయపడి ఎవరూ బయటికిరాలేదు. పోర్ట్లో 41 శాతం వాటాను మీరు కేవలం రూ.494 కోట్లకు తీసుకుంటే ఒక్క సంవత్సరం లాభాలలోనే మీరు పెట్టిన ఈ పెట్టుబడులను తీసేసుకున్నారు. అంటే మీరు బెదిరించకపోతే కె.వి. రావు అనే వ్యక్తి ఇంత విలువ కలిగిన దానిని మీకు అమ్ముతాడా? పోర్ట్ను అమ్మడానికి కె.వి.రావు ఏమైనా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడా? ఆయన బ్యాంకు స్టేట్మెంట్లను తీస్తే కె.వి.రావు ఇబ్బందుల్లో ఉన్నాడా? లేడా?అనేది తెలిసిపోతుంది కదా. ఒక పారిశ్రామికవేత్తను నిన్ను చంపేస్తామనడమే కాక.. వాళ్ల ఇంట్లోనివాళ్లను కూడా చంపేస్తామని బెదిరిస్తే ఎవరు సంతకాలు పెట్టరు. చంద్రబాబు గారిని క్రిమినల్ అని అంటావా? నువ్వు బ్రోకర్విరా. చంద్రబాబు గారిని 53 రోజులు అన్యాయంగా జైలులో పెట్టారని ప్రపంచంలో ఉన్నవారంతా ఇక్కడికి వచ్చి వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు కుదించింది అందుకే కదా.అధికారాన్ని అడ్డుపెట్టుకుని అమాయకుల నెత్తిమీద తుపాకులు పెట్టి ఎంత మంది ఆస్తులను ఆక్రమించుకోలేదు నువ్వు, జగన్మోహన్ రెడ్డి. నువ్వుఉత్తరాంధ్రకు ఇంఛార్జిగా ఉన్న సమయంలో చంద్రబాబు గారు నన్ను ఉత్తరాంధ్రకు పార్టీ ఇంఛార్జిగా వేశారు. నీ మీద మాకు ప్రజలు ఎన్ని కంప్లయింట్లు ఇచ్చారో. మాకు ఎక్కడ్కెనా నీలాంటి చరిత్ర ఉందా? బెదిరించి లాక్కున్నారని చంద్రబాబు గారి మీద ఎక్కడ్కెనా ఉందా? ఒక ముఖ్యమంత్రిగా ఉండి, ఒక పారిశ్రామికవేత్తను బెదిరించి, ఇంట్లోవాళ్లని చంపేస్తామని అంటే ఒక ముఖ్యమంత్రికి భయపడరా? అరవిందో ఎవరిది? సాయిరెడ్డికి సంబంధించింది. ఏపీలోని కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు మనశాంతిగా బ్రతుకుతున్నారు. కాబట్టే ఈ రోజు కె.వి.రావు బయటికి వచ్చి జరిగింది చెప్పారు. నిజం చెబితే కె.వి.రావుకి, చంద్రబాబుకి కులాన్ని ఆపాదిస్తావా? అంటే నువ్వు చేసిన ఈ దందాలపై కేసు పెట్టకూడదా?ఒక బీసీగా చెబుతున్నా.. 2 విషయాలపై నీపై విజయవాడ కమిషనర్కు కంప్లయింట్ ఇస్తున్నాను. మొదటిది చంద్రబాబు గారికి కులాన్ని ఆపాదించడం, రెండవది చంద్రబాబు గారిని.. నాలుగున్నర సంవత్సరాలలో మా ప్రభుత్వం వస్తుంది అప్పటి వరకు చావకుండా బ్రతికి ఉంటే జైలుకు పంపిస్తానని అన్నావు ఈ మాటలకు అర్థం ఏమిటి? చంద్రబాబు గారిని జగన్ మోహన్ రెడ్డి, వారి మనుషులు ఏమైనా చేస్తారేమోననే అనుమానం ఉంది. ఎందుకంటే మీరు ముక్కు మూసుకుని తపస్సు చేసినా, ఏపీలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. వైసీపీ ఇప్పుడున్న 11 ఎమ్మెల్యే సీట్లు, 3 ఎంపీ సీట్లు కూడా వైసీపీకి రావని వారికి తెలిసిపోయింది. విజయసాయిరెడ్డి అన్న మాటలలో ద్వందార్థం ఉంది. ఈ రెండిరటిపై నేను విజయవాడ పోలీస్కమిషనర్కు రిటర్న్గా కంప్లయింట్ ఇస్తున్నా. ఈ కేసులో ముందు నిన్ను జైలుకు పంపిస్తా.దయ్యాలు వేదాలు వల్లించినట్లు.. పరువు లేని వాడికి పరువు నష్టం దావా అట.. ఇది ఎంత విడ్డూరంగా ఉంది. కాబట్టి విజయసాయిరెడ్డి నువ్వు చచ్చిన పాముపి. మీ పార్టీ అనేది టైటానిక్ షిప్. టైటానిక్షిప్ మునిగిపోయినట్లే.. మీ పార్టీ మునిగిపోయింది. మీరు ఎన్ని లంగర్లు వేసినా అది లేవదు. నాలుగున్నర సంవత్సరాల సంగతి అటుంచి నువ్వు గురువారం ఢిల్లీలో మాట్లాడిన మాటలకు మూల్యం చెల్లించక తప్పదు. నిన్ను లోపల వేసేంత వరకు నేను మాత్రం నిన్ను వదలను విజయసాయిరెడ్డి.-తెలుగుదేశం ప్రకాశ్ రెడ్డి

## సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేసిన

**చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య**

**శంకర్పల్లి: డిసెంబర్ 6 తెలుగు వెలుగు**

తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ 21 కోట్ల 41 లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల పనులకు శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## అక్రమ దేశీదారు తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు 198 దేశీదారు స్వదినం

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 06**

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, ఆదిలాబాద్ మరియూ జిల్లా ఎక్సైజ్ అధికారి కొమురం భీం ఆసిఫాబాద్ అదేశాల మేరకు కాగజ్నగర్ పట్టణానికి మహారాష్ట్రకి చెందిన దేషిదారు రవాణ చేస్తున్నారనే సమాచారము మేరకు వాహన తనిఖీలు నిర్వహించి హీరో హెచ్ ఎఫ్ డీలక్స్ వాహనంపై దేశీదారు తరలిస్తున్న కాగజ్ నగర్ పట్టనానికి చెందిన ఇమ్రాన్ నజీర్ భేగ్ ను అదుపులోకి తీసుకోని 198 దేశీదారు 90మి.లీ. బాటిల్లను, హీరో హెచ్ ఎఫ్ డీలక్స్ వాహనాన్ని స్వాదిన పరుచుకొని కేసు నమోదు చేసినట్టు కాగజనగర్ ఎక్సైజ్ సీఐ , వి .రవి తెలిపారు.




## రేవంత్ రెడ్డి హెూదా, స్థాయిని మరిచి మాట్లడుతున్నారు

**చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి**

**మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం**

**హైదరాబాద్, డిసెంబర్ 6తెలుగు వెలుగు :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హెూదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ సమున్నతంగా కాపాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఏం మంచి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందో చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో తాము ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో ఏం చేశారని అన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

## ఎలవర్తి గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దొంగలు

**శంకర్పల్లి డిసెంబర్ 6 తెలుగు వెలుగు**

ఎలవర్తి గ్రామంలో గల తమ్మాలి రామ లక్ష్మయ్య అనే వ్యక్తి ఇంట్లో దొంగతనం జరిగినది. సదరు కుటుంబం ఆసుపత్రి నిమిత్తమై ఇంటికి తాళం వేసి శంకరపల్లి వచ్చి , చికిత్స తరువాత ఊరికి వెళ్ళి చూడగా తలుపులు తెరిచి ఉండటం చూసి ఇంట్లో బీరువా కూడా పగలగొట్టి ఉండటంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుమారు 25 తులాల వెండి గొలుసులు, 30,000/- నగదు మరియు 4 మాసాల బంగారు నగలు పోయినట్లుగా ఫిర్యాదు చేయనైనది.క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ టీం, సిసిఎస్ అధికారులు కూడా నేర స్థలాన్ని పరిశీలించినారు.



# సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలని వినతి

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 6**

హైదరాబాద్ లో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిని మినిస్టర్ క్వార్టర్స్ లో సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు.అతి తొందరలోనే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఆర్టిఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా,30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ మిడ్ నైట్..అనామకులను కేంద్రాలకు తరలింపు.జులాయి బాబులపై కొరడా.

## కరీంనగర్ ఏసీపీ గోపతి నరేందర్.

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6)**

కరీంనగర్ కమీషనరేట్ టౌన్ డివిజన్ నందు ఏసీపీ నరేందర్ ఆధ్వర్యంలో గురువారం అర్ధరాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా రాత్రి సమయాల్లో రోడ్లు , జంక్షన్ ల వద్ద నిద్రిస్తున్న నిరాశ్రయులని గుర్తించి అనుమానాస్పదంగా తిరిగే వారిని పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీ చేశామన్నారు. వారిని మున్సిపాలిటీ పునరావాస కేంద్రాలకు తరలించామని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు దాదాపు 40 మందిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు.ఈ డ్రైవ్ నందు కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు విద్య సామాగ్రి పంపిణీ

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 06**

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం మనూర్ మండల పరిధిలోని డవ్వూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పంచాయతీ కార్యదర్శి నరేష్ చారి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆలోచన విధానం అమలు చేయడమే అంబేద్కర్ కు అసలైన నివాళి అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్య సామాగ్రి పంపిణీ చేశారు. ఈ మేరకుపాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయుల సర్దార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్య సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ బడిలో చేరేలా యువకులు గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, చిరంజీవి, ఉమకాంత్,రాహుల్,ప్రవీణ్, శ్రీనివాస్, లక్ష్మణ్,ప్రశాంత్,దత్తు, శివ శంకర్,నగేష్,రాకేష్, క్రిష్ణ, సుధకార్,మెగరాజ్,విఠల్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6**

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,న్యాయ కోవిదులు ,ఆర్థిక వేత్త, అంటరానితనం,వివక్షపై పోరాటం చేసిన యోధుడు, రాజనీతిజ్ఞుడు, దళిత బహుజన వర్గాల ఆరాధ్యుడు, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం రోజున 1వ డివిజన్ తీగల గుట్టపల్లి కార్యాలయంలో కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్వాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన రాజనీతిజ్ఞుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేటి యువత అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కొనసాగాలన్నారు.కార్యక్రమం లో కవ్వంపల్లి రవీందర్, ఉపేందర్,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు వినోద్, గాండ్ల నరేష్, కొలగాని సతీష్, నెరమట్ల మధు, అరవింద్, సుధాకర్, సంజీవ్, సత్యం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని**

**ఆయన సోదరుడు రవీందర్ రెడ్డి ప్రచారం**

**తెలుగు వీడియో ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6**

వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సోదరుడు వూట్కూరి రవీందర్ రెడ్డి అందజేశారు.. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో పలు స్టడీ సెంటర్, గ్రందలాయాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు.. రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో విద్యావంతుడైన నరేందర్ రెడ్డి కి మద్దతు తెలుపాలని కోరారు... ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతు..విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు వెల్లడించారు..చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన లక్ష్యం తో ఆయన ముందుకు వెళ్తున్నారని.ఇప్పటికే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకుఉచిత మధ్యాహ్నం భోజనం సదుపాయం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు వెల్లడించారు...విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.. నిరుద్యోగ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు..



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## తొండ యాదయ్య

**తెలుగు వెలుగు డిసెంబర్ 6**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తొండ యాదయ్య గోపులారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ వర్ధంతి చేయడం జరిగింది



# భారతరత్న అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించిన

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 06**

భారత రాజ్యాంగనిర్మాత,భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులర్పించారు అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీలో అంబేద్కర్ విగ్రహానికి పూలుమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, దేశానికి ఆయన చేసిన సేవల్ని కొనియాడారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు జై భీమ్ జై భీమ్ జై తెలంగాణ జై జై తెలంగాణ జోహార్ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ గారికి జోహార్ జోహార్ సాధిస్తాం సాధిస్తాం డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై విచారణ సజావుగా జరగాలి

**చేతులు మారిన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలి**

**సంబంధించిన అధికారులను సర్వీస్ ల నుండి శాశ్వతంగా రిమూవ్ చేయాలి**

**ఎన్ హెచ్ ఆర్ సి మెదక్ జిల్లా అధ్యక్షులు ముల్కల సాయిప్రసాద్ యాదవ్**

**ప్రభుత్వానికి విజ్ఞప్తి...**

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 6**



గత ప్రభుత్వ హాయంలో ధరణి పోర్టల్ ఏర్పాటు చేసిన తర్వాత కొందరు రెవెన్యూ అధికారులు, కొంతమంది ఉన్నతాధికారులు చట్ట విరుద్ధంగా ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు, ఇతర సంస్థలకు అప్పగించడం వల్ల సుమారు 60 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని,వీటిపై ప్రభుత్వం విచారణ జరిపి తిరిగి స్వాధీనం చేసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) మెదక్ జిల్లా అధ్యక్షులు ములకలపల్లి సాయిప్రసాద్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మెదక్ పట్టణంలో జరిగిన ముఖ్య సమావేశంలో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా గోపనపల్లి పరిధిలో సర్వేనెంబర్ 124 /10 లో 50 ఎకరాలు, బేగంపేటలోని సర్వే నెంబరు 63లో 42 ఎకరాలు, సర్వే నెంబర్ 36, 37 లో 600 ఎకరాలు, హాఫీజ్ పేట సర్వేనెంబర్ 80లో 20 ఎకరాలు, మోఖిలా దగ్గర సర్వేనెంబర్ 555 లో 150 ఎకరాలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్పల్లి మండలం ఎల్లమ్మబండ సర్వేనెంబర్ 57 లో 92 ఎకరాలు చట్ట విరుద్ధంగా ఇతర వ్యక్తులు విక్రయించారని ఆయన అన్నారు. ఈ విషయం చాలా పత్రికలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాయని తెలిపారు.ఈ అంశంలో సంబంధం ఉన్న అధికారులను ముందుగా ఉద్యోగాల నుంచి తప్పించి కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించి దోషులైన అధికారులను శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ని కోరారు. ఎంతో విలువైన ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అక్రమంగా పట్టాలు జారీ చేసిన వాటిని రద్దు పరచి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూముల అన్యకాంతం పై జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి వెంకటేష్, పోగుల రాధాకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలాస ఆంజనేయులు, జిల్లా ప్రచార కార్యదర్శులు దామోదర్, దత్తాత్రేయ, సంయుక్త కార్యదర్శులు వారాల శ్రీకాంత్ పట్లూరి రామ్ నరేష్, జిల్లా అధికార ప్రతినిధి కొండూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు

## -ఎన్.శంకర్, మండల విద్యాధికారి, సదాశివపేట మండలం.

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

ఈరోజు సదాశివపేట పట్టణంలో గల ప్రైవేట్ పాఠశాలను,ఉన్నతాధికారుల ఆదేశం మేరకు తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.సిద్దాపూర్ కాలనీలో సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల పేరు మీద రిజిస్టర్ అయిన పాఠశాల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలగా పేరు మార్చి నడపబడుతుందని ఇటీవల వార్తా పత్రికలో వచ్చిన సమాచారం మేరకు పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఇదివరకే ఈ పాఠశాలకు షోకాజ్ నోటీసులు ఇచ్చినా యధావిధిగా శ్రీ చైతన్య పాఠశాల పేరు మీద నడపబడుతుందని తెలుసుకొని,పాఠశాలలో గల బోర్డులపై, ఫ్లెక్సీలపై,బస్సులపై నోటుబుక్స్ పై శ్రీ చైతన్య పేరును తొలగించడం జరిగిందని, మరొకసారి షోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగిందని మార్పు రాని ఎడల, జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశం మేరకు పాఠశాలను పూర్తిగా సీజ్ చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు,ఇదే విధంగా సదాశివపేట మండలంలో గల ఇతర ఏ ప్రైవేట్ పాఠశాలలు విద్యాశాఖ నిర్దేశించిన పాఠశాలల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.



# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి

## దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్

## ఏ ఐ ఎస్ ఎస్ డి రాష్ట్ర ఉపా అధ్యక్షులు

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర డిసెంబర్ 6:**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్, కొన్యాల, వడ్డేపల్లి, గుండ్ల మాచునూర్, నస్తీపూర్, బోరుపట్ల తదితర గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి ఘంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉ పా అధ్యక్షులు దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్, మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14న 1891న పుట్టినరోజున డిసెంబర్ 06/12/1956 మరణించిడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచమేధావి భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బీమ్ రావు అంబేద్కర్ ఒక రోజు కు 18గంటలు చదివిన ఘనత అంబేద్కర్ కె దక్కిందన్నారు. రాజకీయ విద్య, ఉద్యోగం వైద్యం అన్ని రంగాలలో ముందు వుండి రాజకీయ లో న్యాయం శాఖ మంత్రి విద్య 18డిగ్రీలు వైద్యం డాక్టర్ అన్ని రంగాలలో ముందు వుండి 2సంవత్సరాల11నెలల 18రోజులు భారత రాజ్యాంగాన్ని రాసిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మహనీయుని 68 వ వర్ధంతి సందర్భంగా నేటి యువత ఆ మేధావి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాముల భాస్కర్, నాగులపల్లి రమేష్, సాగర్, యాదగిరి, సుధాకర్, శంకర్, శ్రీనివాస్, శంకర్, దుర్గయ్య, మహేష్, లోకేష్, గౌతమ్, సంపత్, బాలాయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే, ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

**దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకం**

**దళిత బంధు పెంచి ఇస్తామంటూ హామీ ఇచ్చి మోసం**

**అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి**

**భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, డిసెంబర్ 6 తెలుగు వెలుగు :**

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి ) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. "అంబేద్కర్ వారసత్వం, లెగసీ సమాజానికి తెలియకూడదనే దురుద్దేశంతో, అంబేద్కర్ వ్యతిరేక ఆలోచనా విధానంతో ఆయన వర్ధంతిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం లేదు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం పూలమాల కూడా వెయ్యట్లేదు. దళితులందరికీ సమాజంలోని ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చే అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలి. దీని వెనుక ఉన్న లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలి. కేవలం కాంగ్రెస్ హై కమాండ్ ఉద్దేశాలతోనే అంబేద్కర్ విగ్రహానికి అవమానం చేస్తున్నారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "ప్రకాష్ అంబేద్కర్ చేత ప్రారంభించిన మహా విగ్రహానికి ఎందుకు అవమానం చేస్తుంది? తాళాలు వేసి బంధించి కనీసం శుభ్రపరచకుండా ఎందుకు పెట్టింది. బీఆర్ఎస్ పైన అక్కసు ఉంటే దానిని అంబేద్కర్ విగ్రహం పైన ఎందుకు చూపిస్తున్నారు. అంబేద్కర్‌కు నివాళులు అర్పించకుండా అడ్డుకుంటుంది మమ్మల్ని కాదు అంబేద్కర్ వారసులను అంబేద్కర్ ఆలోచన విధానాన్ని. అంబేద్కర్‌కి నివాళులు అర్పించాలనే ఇంగిత సంస్కారం లేని కుసంస్కారి రేవంత్ రెడ్డి. ప్రపంచం అబ్బురపడిన మహా మేధావి అంబేద్కర్ గారిని స్మరించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికక్కడ విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో దేశానికి ఒక గొప్ప సందేశం ఇచ్చేలా ఏర్పాటు చేసుకున్న 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం పైన ప్రభుత్వం కావాలని నిర్లక్ష్యం వహిస్తున్నది" అని కేటీఆర్ అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానానికి అంబేద్కర్ విగ్రహానికే కాదు దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది. దళిత బంధు పెంచి ఇస్తామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేసింది. దళిత బంధు చెక్కులను రద్దుచేసి వారి జీవితాలను మారకుండా చేస్తున్నది. పేద దళిత గిరిజన బహుజన బిడ్డలను ఉన్నత చదువుల కోసం గత ప్రభుత్వం విదేశాలకు పంపిస్తే%ొ% ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఓర్వలేక వారి ఓవర్సీస్ స్కాలర్షిప్పులను నిలిపివేశారు. తెలంగాణ బిడ్డలు విదేశాల్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల విద్యార్థులను మేము ఎవరెస్ట్ ఎక్కిస్తే, ఈ ప్రభుత్వం వారిని పాడె ఎక్కిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వివక్షను చేతగానితనాన్ని దాచిపెట్టడం కోసమే భారత రాష్ట్ర సమితి చేపట్టిన గురుకుల బాటను అడ్డుకుంది" అని కేటీఆర్ తెలిపారు. "ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి నాయకుల పైనా కేసులు పెట్టింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షకుని మాదిరిగా పోజులు కొడుతూ దేశంలో తిరుగుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో తమను అడ్డుకున్న పోలీసుల పైన ఉక్రోషం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, అదే హోదాలో ఉన్న ఎమ్మెల్యేలను శాసనసభ పక్ష నేతలను తెలంగాణ పోలీసులు అడ్డుకున్న విషయాన్ని గుర్తించాలి. తమ సొంత కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా నియంతృత్వంగా వ్యవహరిస్తున్న తీరుని గుర్తించాలి. నిజంగానే రాహుల్ గాంధీకి రాజ్యాంగం పైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు పైన సద్బుద్ధి ప్రసాదించాలని సూచించాలి" అని కేటీఆర్ అన్నారు. "రానున్న అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి. 11 నెలల కాలంలో ఈ రాష్ట్రం సబ్బండ వర్గాలకు చేసిన అన్యాయాలను ప్రశ్నిస్తాము. లగచర్ల అంశం నుంచి మొదలుకొని రాష్ట్రంలో కొనసాగుతున్న ఆత్మహత్యలు



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలులో వైఫల్యం, వ్యవసాయ రంగ సంక్షేమం, ప్రతి అంశం పైనా, ప్రజా సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాము. మా పార్టీ అధ్యక్షులు తెలంగాణ ప్రధాత కేసీఆర్ గారి పైన కాకికూతలు కారుకూతలు మానకుంటే ముఖ్యమంత్రి కి ముఖ్యమంత్రి పదవికి కూడా గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇదే ముఖ్యమంత్రి సోనియాగాంధీని అడ్డగోలుగా దూషించిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. రేవంత్ రెడ్డి నోటి తీరు మార్చుకుంటేనే ఆయన పదవికి గౌరవం దక్కుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. తమ ప్రవర్తనతో పదవులకు వ్యక్తులకు గౌరవం వస్తుంది. కానీ అడుక్కుంటే కాదని రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా%ొ% కాంగ్రెస్ తల్లి విగ్రహమా%ొ% చెప్పాలి" అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినప్పుడు విగ్రహాల రూపులు చరిత్రను మారుస్తామంటే ఎవరూ ఒప్పుకోరు. ఉద్యమకాలంలో సబ్బండ వర్గాలు, కవులు, కళాకారులు, మేధావులు అంతా కలిసి తెలంగాణ పరిస్థితిలకు అనుగుణంగా సంస్కృతికి అనుగుణంగా రూపం ఇచ్చిన తల్లి విగ్రహమే తెలంగాణ తల్లి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలను దాటుకొని ఒక దేవతను ఊరేగించిన మాదిరి తెలంగాణ తల్లి విగ్రహ స్థాపన చేశాం. రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపు మారుస్తానని తెలంగాణ చరిత్రను మారుస్తానని నీచమైన మనస్తత్వంతో ఈ కుటిల ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఇందిరాగాంధీ భరతమాత విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తర్వాతి ప్రభుత్వాలు మార్చాయా? తెలుగు తల్లిని, కన్నడ తల్లిని మార్చనప్పుడు తెలంగాణ తల్లిని మార్చే కుసంస్కారం భావదారిద్ర్యం రేవంత్ రెడ్డికి ఎందుకు? కచ్చితంగా మేము ప్రభుత్వంలోకి రాగానే రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం ఏర్పాటు చేసిన చోట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేస్తాం. అమరవీరుల స్థూపానికి అంబేద్కర్ సచివాలయానికి మధ్యన ఉండాల్సింది కచ్చితంగా తెలంగాణ తల్లి విగ్రహం. అందుకే రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పంపాల్సిన చోటికి పంపిస్తాం. తెలంగాణ చరిత్రను మారుస్తామంటే ఊరుకునేది లేదని కేటీఆర్ మండిపడ్డారు.

# ఆసిఫాబాద్ జిల్లాలోని (334) గ్రామ పంచాయతీలకు ఆర్టిఐ దరఖాస్తు

**తెలుగు వెలుగు డిసెంబర్ 06 ఆదిలాబాద్ జిల్లా బ్యూరో**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తాటినగర్ గ్రామానికి చెందిన దుర్గం శరత్ చంద్ర మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాలో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు ఎన్నో విధాలుగా విశ్వప్రయత్నం చేస్తున్నారు ప్రతి ఒక్క కార్యాలయంలో ఉన్న పిఐఓ అధికారులు అయితే ఆర్టిఐ తప్పుడు సమాచారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు ఆసిఫాబాద్ జిల్లాలోని (334) గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ (43)(8) ప్రకారం గ్రామపంచాయతీ సెక్రటరీ ఏ గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారో ఆ గ్రామంలోని స్థానికంగా నివాసం ఉండాలి ఎంతమంది కార్యదర్శులు నివాసం ఉంటున్నారో ఇంక వరి చేసి వాటి పూర్తి జిరాక్స్ కాపీలు ఇవ్వాలి అదే విధంగా ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో (2018) నుండి (2024) సంవత్సరంలో వచ్చిన స్టేట్ ఇవ్వగలరు అదేవిధంగా ఎఏ పనులకు ఎంత ఖర్చు పెట్టినారొ పూర్తి వివరాలు తెలుపగలరు మరుగుదొడ్ల బిల్లుల బడ్జెట్ ప్రజలకు (12.000)వెలు ఎంతమందికి ముట్టినాయో వాటి పూర్తి జిరాక్స్ కాపీలు ఇవ్వగలరు అదేవిధంగా ఇంకుడు గుంతలు పూర్తిగా నిర్మాణం చేసుకున్న వారి జాబితా మరియు నిర్మాణ దిశలో ఉన్న వారి జాబితా జిరాక్స్ కాపీలు ఇవ్వగలరు ఎంతమంది లబ్ధిదారులకు పేమెంట్ పూర్తి చేశారొ వాటి యొక్క కాఫీలు ఇవ్వగలరు నాలుగు సంవత్సరాలకు సంబంధించిన ఎంబి రికార్డుల జిరాక్స్ కాపీలు ఇవ్వగలరు అదేవిధంగా ఉపాధి హామీ పథకం కింద ఎన్ని మాస్టర్లు డ్రా చేశారొ వాటి యొక్క పూర్తి కాపీలు ఇవ్వగలరు ఎంతమంది కూలీలు డబ్బులు పొందినారో ఎంతమంది పొందలేదొ వాటి యొక్క జిరాక్స్ కాపీలు ఇవ్వాలి ఆసిఫాబాద్ జిల్లాలోని (334) గ్రామ పంచాయతీలకు సంబంధించిన సమాచారం అదేవిధంగా ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని ఎంపీడీవో ఆఫీసులకు ఎపిఓ కార్యాలయాలకు సంబంధించిన సమాచార హక్కు చట్టం 2005.. సెక్షన్ (4)(1)(బీ) ప్రకారం 17 అంశాలను ప్రతి పేజీని ధృవీకరించి జిరాక్స్ కాఫీలు ఇవ్వగలరని ఆర్టిఐ దరఖాస్తు కగజ్ నగర్ సబ్ కలెక్టర్ ఆఫీసులో దరఖాస్తు పెట్టుకున్నట్లు ప్రకటనలో తెలిపారు ఈ సమాచారం తమ వద్ద లేకుంటే సెక్షన్ (6)(3) అనుసరించగలరు వారు పేర్కొన్నారు

# పుత్తూరు నుంచి తమిళనాడులోని అత్తిపట్టు కొత్త రైల్వే మార్గం

**తిరుపతి, డిసెంబర్ 6 తెలుగు వెలుగు :**




పుత్తూరు నుంచి తమిళనాడులోని అత్తిపట్టు కొత్త రైల్వే మార్గం కోసం భూసేకరణ పనులకు రైల్వే శాఖ అనుమతిచ్చింది. 88 కిలోమీటర్ల దూరం కలిగిన ఈ రైల్వే లైనుకు 189 హెక్టార్ల భూములను సేకరించాల్సి వుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చెన్నై రైల్వేజోన్‌లో పుత్తూరు-అత్తిపట్టుతో పాటు 185 కిలోమీటర్ల దిండివనం-తిరువణ్ణామలై, 36కిలోమీటర్ల మోరంపూర్-ధర్మపురి,41 కిలోమీటర్ల మన్నార్‌గుడి-పట్టుకోటై, 52 కిలోమీటర్ల తంజావూరు- పట్టుకోటై లైన్ల భూసేకరణకు రైల్వే శాఖ అనుమతి ఇచ్చింది. చెన్నై హార్బర్‌లో ఎగుమతులు, దిగుమతుల వత్తిడి ఎక్కువ కావడంతో ప్రత్యామ్నాయంగా అత్తిపట్టు హార్బర్‌ను కేంద్రం ఎంపిక చేసింది. బళ్లారి నుంచి ఎగుమతయ్యే ఇనుప ఖనిజాన్ని భవిష్యత్తులో అత్తిపట్టు హార్బర్‌కు మళ్లిస్తారు. ఈ కొత్త రైల్వే మార్గం నారాయణవనం, పిచ్చాటూరు,నాగలాపురం మండలాల మీదుగా అత్తిపట్టుకు చేరుతుంది. ఈ కొత్త రైలు మార్గం రూపుదాల్చితే ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది.

# హైదరాబాద్ ప్రజలకు భారీ షాక్..

## పెండింగ్ నల్లా కనెక్షన్ల బకాయిల వసూలుకు సన్నధం

**హైదరాబాద్, డిసెంబర్ 6తెలుగు వెలుగు :**

హైదరాబాద్‌లో ఏళ్లుగా పెండింగ్‌లో ఉంటున్న నల్లా కనెక్షన్ల బకాయిలు వసూలు చేసేందుకు జలమండలి ఓటీఎస్ విధానం ప్రవేశపెట్టింది. దీని ద్వారా నల్లా బిల్లుల బకాయిలను ఎలాంటి ఆలస్య రుసుమూ, వడ్డీ లేకుండా చెల్లించే వీలుంది. తద్వారా ఇక బిల్లులు చెల్లించని వారు.. ఓటీఎస్ ఛాన్స్ వాడుకొని చెల్లించేసుకొని, బకాయిల బాధ లేకుండా చేసుకునే వీలు ఉంటుంది. మొదటగా దీనిని అక్టోబర్ 1 నుంచి 31, 2024 వరకు ప్రకటించి అమలు చేశారు. అయితే ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. దాంతో ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. ఓటీఎస్ ప్రకటించిన అక్టోబర్ నెలలో దసరా, దీపావళి పండుగలు రావడం, సిటీ ప్రజలు స్వగ్రామాలకు వెళ్లడంతో బకాయిల చెల్లింపులు సరిగా సాగలేదు. దీంతో ఓటీఎస్ గడువును నవంబర్ 30 వరకు పొడిగించింది ప్రభుత్వం. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. 2020లో ఓటీఎస్ ద్వారా ప్రయోజనం పొందిన వారికి ఈ సారి అవకాశం లేకపోవడం ఒక కారణం అయితే.. ప్రజల్లో స్వతహాగానే బిల్లులు చెల్లించాలనే ఆసక్తి లేకపోవడం మరో కారణంగా కనిపిస్తోంది. హైదరాబాద్ జలమండలిలో పరిధిలో రూ.వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. అయితే 70,335 మంది బకాయిలు చెల్లించారు. వీరికి వడ్డీ, రుసుం రెండూ మాఫీ అయ్యాయి. నవంబర్ 30తో ఓటీఎస్ గడువు ముగిసింది. ఇప్పుడు మళ్లీ గడువు పొడిగించే ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నట్లు కనిపించట్లేదు. అందువల్ల నల్లా బిల్లుల బకాయిలు ఇంకా చెల్లించని వారు వెంటనే చెల్లించడం మంచిది. అలా కాదని మరింత ఆలస్యం చేస్తే, వడ్డీతోపాటూ పెనాల్టీ కూడా పెరిగిపోయే ప్రమాదం ఉంటుంది. ఎంత ఆలస్యం చేస్తే అంతలా భారం పెరుగుతుందని అధికారులు అంటున్నారు. అందువల్ల త్వరగా ఈ భారాన్ని దించుకోవాలని సూచిస్తున్నారు. ఒకవేళ ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకుంటే, నల్ల కనెక్షన్స్ కూడా రద్దు చేసే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# 100 ఎకరాలలో అర్బన్ ఫారెస్ట్ పార్క్ డెవలప్మెంట్ కొరకు ప్రభుత్వానికి నివేదిక పంపిన

## ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 06**

నారాయణఖేడ్ మండల పరిధిలోని జుకల్ శివారులో 100 ఎకరాలలో అర్బన్ ఫారెస్ట్ పార్క్ డెవలప్మెంట్ కొరకు 5 కోట్లతో నిధులతో మంజూరు చేయించి ప్రభుత్వానికి నివేదికను పంపించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. శుక్రవారం అర్బన్ ఫారెస్ట్ పార్క్ లోకి వెళ్లి మొత్తం ప్రభుత్వ జిల్లా ఫారెస్ట్ అధికారి ఎఫ్ ఆర్ ఓ తో కలిసి శాసనసభ్యులు పరిశీలించారు. దీనికోసం ప్రభుత్వానికి, మంత్రి కొండా సురేఖకి నివేదిక పంపించడం జరిగిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.





# పంబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ

## హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలం పంబండ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, తన సొంత నిధుల నుండి స్వేటర్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో, చదివి ఉన్నంత స్థాయికి, రావడం జరిగింది, అదేవిధంగా పాఠశాల, విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని, ఒక ఆశీస్సులను, అందజేశారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు మాట్లాడుతూ, విద్యార్థులకు స్వెటర్ల పంపిణీ కార్యక్రమానికి కృషిచేసిన తెలుగు ఉపాధ్యాయులు, వామన్ శర్మను, అభినందించారు, ఈ కార్యక్రమంలో, శ్రీ సదన్ కుమార్, శ్రీధర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, చెన్నా నాయక్,జగదీశ్వర్,శ్రావణి, ఉపాధ్యాయులు అందరూ హాజరైనారు, సెటర్ల పంపిణీ విద్యార్థులు ఎంతో గాను సంతోషించారు.





# ఢిల్లీలో గాలిలో నాణ్యత కొద్దిగా బెటర్

## నిబంధనలతో మారుతున్న వాతావరణం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6 తెలుగు వెలుగు :**



దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత మెరుగుపడింది. ఇటీవలే రాజధాని ప్రాంతంలో గాలి కాలుష్యం తీవ్ర స్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 500 మార్క్‌ను దాటింది. దీంతో కాలుష్య నియంత్రణకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-4 నిబంధనలు విధించారు. ఈ నిబంధనలు కాస్త సత్ఫలితాలనిచ్చాయి. ప్రస్తుతం రాజధానిలో గాలి నాణ్యత చాలా వరకూ మెరుగుపడింది. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో గాలి నాణ్యత మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ఏక్యూఐ లెవల్స్ 183గా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. చాందినీ చౌక్, ఐటీవో ప్రాంతాల్లో ఏక్యూఐ 183గా రికార్డైంది. ఓఖ్లా ఫేజ్-2లో 168, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ప్రాంతంలో 159, పట్పర్గంజ్‌లో 195, ఆయా నగర్‌లో 115, లోధి రోడ్డులో 124, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ -3 వద్ద 137గా ఏక్యూఐ నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆనంద్ విహార్‌లో 246, వాజీపూర్‌లో 208, ఆర్కేపురంలో 204, రోహిణిలో 217, పంజాబీ భాగ్‌లో 212, ముంద్కాలో 244తో పూర్ కేటగిరీలో ఏక్యూఐ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్లు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.ప్రస్తుతం ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో వాయుకాలుష్యం మెరుగుపడటంతో ఆంక్షలు సడలించారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేటప్టింది. కాలుష్యం మెరుగుపడటంతో జీఆర్ఏపీ-4 ఆంక్షల సడలింపునకు అనుమతి ఇచ్చింది. సుప్రీం అనుమతితో రాజధానిలో శుక్రవారం నుంచి పాఠశాలలు తెరచుకున్నాయి. ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో పాఠశాలలను పునఃప్రారంభిస్తున్నట్లు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్వాప్నికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్...

### కార్పొరేటర్ రోజా దేవి

తెలుగు వెలుగు ప్రతినిధి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాఎఎ బి.ఆర్. అంబేద్కర్ అని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షాపుల్లర్స్ కాలనీలో స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ రోజా దేవి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవితకాలం చేసిన పోరాటం మరువలేనిదని అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా తెలిసిపోతుందని కొనియాడారు. దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన అని అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందన్నారు.కాబట్టి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలో ఎత్తైన 125 అడుగుల విగ్రహాన్ని పెట్టి సచివాలయానికి కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు పేరు పెట్టడం జరిగిందనీ ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో ఉన్న అప్పటి కెసిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన కారణంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించకుండా బిఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించడానికి వస్తుంటే రాకుండా హౌస్ అరెస్టులు చేయించడాని బట్టి రేవంత్ రెడ్డికి అంబేద్కర్ మీద ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, ఉద్యమకారులు మాచర్ల భద్రయ్య, సీనియర్ నాయకులు ఆంజనేయులు, కొండలరావు,బాబు, రమేష్, విద్యాసాగర్, జగన్, ప్రవీణ్, వెంకటేశ్వరరావు, కర్ణాకర్, వెంకన్న, రవీందర్, కె.వి రావు, కిరణ్, కృష్ణ, బాబు, రాములు, మధు, రవి, జై తదితరులు పాల్గొన్నారు.



## కూకట్పల్లి వై జంక్షన్ వద్ద ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...

### ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు...

తెలుగు వెలుగు ప్రతినిధి

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ వై జంక్షన్ దగ్గర ఉన్నఅంబేద్కర్ విగ్రహానికి కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ రావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగాన్ని రచించి మేలు చేశారని చెప్పారు.ఈ కార్యక్రములో కార్పొరేటర్ జూపల్లి సత్య నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహంకాళి నగర్ లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...

### నివాళులర్పించిన బి.ఆర్.ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...

తెలుగు వెలుగు ప్రతినిధి

భీంరావ్ రాంజీ అంబేద్కర్ (డా. బాబాసాహెబ్ అంబేద్కర్) వర్ధంతి వేడుకలు ఆల్విన్ కాలనీ డివిజన్లోని ఎల్లమ్మబండలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న భీంరావ్ రాంజీ అంబేద్కర్ నో ప్రజలు ఎప్పటికీ మరువరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉద్యమకారులు రాములు గౌడ్, కర్ణాటక రాజు, సాయి గౌడ్, నజీర్, రాజు, చంద్రశేఖర్ గౌడ్, వెంకటేష్, రవి, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.



## ఆల్విన్ కాలనీ డివిజన్లో సిసి రోడ్డు పనులను త్వరత్గా తిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి...

### పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ

తెలుగు వెలుగు ప్రతినిధి

ఆల్విన్ కాలనీ డివిజన్లో సిసి రోడ్డు పనులను త్వరత్గా తిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ ఆదేశించారు.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉష ముళ్ళపూడి రోడ్డు లోని ఇండియన్ బ్యాంక్ నుండి ఎల్లమ్మ చెరువు అలుగు వరకు రూ.2 కోట్ల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణం పనులను మరియు సీసీ రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేశామని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి అయిన సందర్భంగా సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగినదని, సీసీ రోడ్డు నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని,అవసరమగు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని , పనులలో జాప్యం లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, త్వరలొనే అందుబాటులో కి తీసుకురావాలని ఆదేశించారు.అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చేస్తున్నామని, ఆల్విన్ కాలనీ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేస్తానని, శేరిలింగంపల్లి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పాండు గౌడ్, జిల్లా గణేష్, శివరాజ్ గౌడ్, జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, అష్రఫ్ , భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, యాదగిరి, అగ్రవాసు, బాలస్వామి, మల్లేష్, మోజెస్, ముజీబ్, మహేష్, నరసింహులు, రవీందర్, మజర్, బషీర్, ఖలీమ్, ఇంతియాజ్, సాయి, దనుంజయ్, ప్రసాద్, నరసింహులు, రాజు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## విజయ గణపతి దేవాలయంలో ధ్వజస్థంభ ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

తెలుగు వెలుగు ప్రతినిధి

విజయాలకు అధిపతి విజయ గణపతి ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్ లోని విజయ గణపతి దేవాలయ కమిటీ చైర్మన్ రాకేష్ దంపతుల ఆహ్వానం మేరకు దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్థంభ ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ విజయ అంటే విజయం సాధించడమని అర్థమని, ఈ రూపంలో వినాయకుడిని కొలిస్తే భక్తులకు ఎదురే ఉండదని అంటారని, అనుకున్న పనులు ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా చక్కగా పూర్తయిపోతాయని అన్నారు. అలాగే, ఈ రూపంలోనున్న వినాయకుడిని కొలిస్తే బాధల నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందని అన్నారు. బుద్ధికి, సిద్ధికి నాథుడని, సకల విఘ్నాలకి వినాయకుడు అధినాయకుడని, చదువు, జ్ఞానానికి, విజయానికి ప్రతీకగా, వరసిద్ధప్రదాత వినాయకుడన్నారు. వినాయకుడి కృప ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా బిజెపి ధర్నా...

తెలుగు వెలుగు ప్రతినిధి

శేరిలింగంపల్లి నియోజకవర్గం కుకట్పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ వివేకానంద నగర్ డివిజన్ డివిజన్ హైదర్ నగర్ డివిజన్ పాపిరెడ్డి కాలనీ డివిజన్ నాలుగు డివిజన్లో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక ఏడాది పాలనకు నిరసనగా శుక్రవారం బాలానగర్ మండల కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కంటెస్టెంట్ కార్పోరేటర్ సురభి రవీందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటెస్టెంట్ ఎమ్మెల్యే రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ ఎం రవి కుమార్ యాదవ్ హాజరై వందలాది కార్యకర్తలతో నిరసన తెలిపి కూకట్పల్లి మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు డివిజన్ నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు.




## దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహొన్నత వ్యక్తి అంబేద్కర్...

### ముమ్మ రెడ్డి ప్రేమ కుమార్

తెలుగు వెలుగు ప్రతినిధి

భారత రాజ్యాంగ నిర్మాత , దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుబడిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జనసేన కూకట్పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి కూకట్పల్లి నియజకవర్గం లోని బోయినపల్లిలో గడ్డం నర్సింగరావు, బుర్ర యాదగిరి, గుండొళ్ళ జగదీష్ బాబు, సందిరి శంకర్, పప్పు పటేల్, సంతోష్ గౌడ్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు కాకమాను లక్ష్మణ్ రావు, రాధిక, జాహ్నవి, కలిగినీడి ప్రసాద్ , పోలేబోయిన శ్రీనివాస్ ,శైలు, శిరీష , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు హౌస్ అరెస్టు..

తెలుగు వెలుగు ప్రతినిధి

వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావును పోలీసులు శుక్రవారం హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఉదయాన్నే కూకట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కొత్తపల్లి ముత్తు ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేసి తమ పనులకు ఆటంకం కలిగిస్తున్నారని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టించిన ప్రపంచంలోనే పెద్దదైన 125 అడుగుల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వారి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ నివాళులు అర్పించడానికి ఏర్పాటు చేయకపోగా మేము అక్కడికి వెళ్లి నివాళులర్పిద్దామని అనుకుంటే హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. గురువారం ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో ఉంచడం మళ్ళీ శుక్రవారం ఉదయాన్నే హౌస్ అరెస్టు చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ వ్యవస్థని తన ఇష్టానుసారం వాడుకుంటున్నారని అన్నారు.



## కెపిహెచ్బి నాలుగో పేజీలో దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...

తెలుగు వెలుగు ప్రతినిధి

దళిత యిక్యావేదిక అధ్వర్యం లో కెపిహెచ్బి కాలనీ 4 వ ఫేస్ లోగల అంబేద్కర్ విగ్రహం దగ్గర వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దిరాజు, కట్టా నరసింగరావు, పి ఎల్ ప్రసాద్, కోదండ రామయ్య, శేకర రెడ్డి, సామ్యూల్, కృష్ణ నాయక్, సాంబశివరావు, చిన్న,రమదేవి, కన్నలత, భారతీ, లక్ష్మి వెంకటేశ్వరి భాయ్, కృపారావు తదితరులు పాల్గొన్నారు.



## బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శేరి నివాళులు....

తెలుగు వెలుగు ప్రతినిధి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ సంవత్సర వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీలోని కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆఫీస్ లో సతీష్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా అని వాలులో అర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం రచించిన దేవుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరావు, మేకల మైకల్, రఘునందన్ బాబు, బాబురావు, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా అమ్మవారి పంచమీ తీర్థం

**తిరుపతి, డిసెంబర్ 6 తెలుగు వెలుగు :**

తిరుచానూరులోని పద్మావతి అమ్మవారు బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అఖరు రోజు శుక్రవారం పంచమి తిథిని పురస్కరించుకుని అశేష భక్తజనవాహిని మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. పద్మ పుష్కరిణిలో స్నానం ఆచరించిన భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వాన్ని పొందారు. ముందుగా పంచమి తీర్థ మండపంలో అమ్మవారికి, చక్రత్తాళ్వార్‌కు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అలంకరించిన పూలమాలలు, కిరీటాలు భక్తులకు కనువిందు చేశాయి. అంతకుముందు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఈవో, అదనపు ఈవోలకు టీటీడీ తరుపున సారెను అందజేశారు. సారెకు ప్రత్యేక పూజలు చేశారు. పసుపు-కుంకుమ, చందనం, పట్టుచీరతో పాటు రూ కోటి 20 లక్షలతో వెచ్చించి ప్రత్యేకంగా తయారు చేయించిన స్వర్ణ కిరీటం, వజ్రాలహారం, గాజులు, దుద్దెలు సారెగా సమర్పించారు.



## అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన

**కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుంది**

**బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలే ఇచ్చింది**

**తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, డిసెంబర్ 6తెలుగు వెలుగు :**



కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్నారు.ప్రజాపాలన పండుగలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. లక్షల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మీకు ప్రజలు మళ్లీ అధికారం ఇస్తారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ చెబుతున్నారని, కానీ రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబం చేసిన త్యాగం తెలుసా? అని ప్రశ్నించారు. వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిందన్నారు. తెలంగాణ కోసం కేటీఆర్ చేసిన త్యాగం ఏమిటో చెప్పాలని నిలదీశారు. భూములు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ కుటుంబం అడ్డంగా దోచుకుందని ధ్వజమెత్తారు.

## అరెస్టులతో భయపడా : పాడి కౌశిక్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 6 తెలుగు వెలుగు :**



ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాని చెప్పారు. ఊపిరి ఉన్నంత వరకు హుజూరాబాద్ ప్రజల కోసం ప్రశ్నిస్తానన్నారు. ప్రజల ఇచ్చిన ఆరు గ్యారంటీల కోసం ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి జడ్జి బెయిల్ మంజూరు చేసిన అనంతరం అయన మీడియాతో మాట్లాడారు. గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో కౌశిక్‌రెడ్డిని కొండాపూర్‌లోని తన నివాసంలో జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే నోటీసులు ఇచ్చి వదిలిపెట్టేందుకు అవకాశాలున్నా రాత్రి పొద్దుపోయే దాకా పీఎస్‌లోనే నిర్బంధించారు. రాత్రి 10.30 గంటలు దాటిన తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించి అర్ధరాత్రి కొత్తపేటలోని న్యాయమూర్తి ఇంట్లో హాజరుపరిచారు. వాదనలు విన్న జడ్జి.. రిమాండ్‌ను తిరస్కరించారు. రూ.5 వేలు జరిమాన, ఇద్దరి పూచీకత్తుతో కౌశిక్‌కు బెయిల్ మంజూరు చేశారు.

## బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కు ఉన్న తేడా ఇదే.?

**కాంగ్రెస్ వ్యవహార శైలిని తప్పుపట్టిన కేసీఆర్**

**హైదరాబాద్, డిసెంబర్ 6 తెలుగు వెలుగు :**

ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడాన్ని బీఆర్ఎస్ పార్టీ తప్పుబట్టింది. అంబేద్కర్ విగ్రహానికి కనీసం నివాళులర్పించకుండా నిమ్మకు నీరెత్తినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. రాహుల్ గాంధీ జీ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించాలని మీరేమైనా మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి, మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏంటో ఈ చిత్రం చూస్తే తెలిసిపోతుందన్నారు. కేసీఆర్ హాయాంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి, జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని కేటీఆర్ తెలిపారు. కానీ మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అంబేద్కర్‌కు కనీసం నివాళులర్పించకుండా అవమానించారని మండిపడ్డారు. మీ ప్రభుత్వం అంబేద్కర్‌ను ఎలా నిర్లక్ష్యం చేస్తుందో అనడానికి ఈ ఘటన నిదర్శనం అని పేర్కొన్నారు. ఎంత అవమానం రాహుల్ గాంధీ జీ అని కేటీఆర్ పేర్కొన్నారు.



# వాహనాల క్రమబద్ధీకరణకు స్క్రాప్ పాలసీ

**15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త పాలసీ**

**వాయు కాలుష్యం వెదజల్లే వాహనాలపై దృష్టి**

**డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు రంగం సిద్ధం**

**డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతల నడిపేలా చర్యలు**

**ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే సిటీలో పర్మిషన్**

**హైదరాబాద్, డిసెంబర్ 6 తెలుగు వెలుగు :**

ఇప్పటికే మహాలక్ష్మీ ఉచిత బస్సు పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటోలకు ఇది మరో షాకింగ్ న్యూస్..! ఢిల్లీలో పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వ అలర్ట్ అయింది. వాయు కాలుష్యం ఎక్కువగా వెదజల్లే వాహనాల క్రమబద్ధీకరణకు కొత్త పాలసీని అమలు చేయాలని నిర్ణయించింది తెలంగాణ ప్రభుత్వం. అందులో భాగంగా 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త స్క్రాప్ పాలసీని తీసుకొచ్చింది. అంతేకాకుండా డీజిల్ వాహనాలను నగర శివారు ప్రాంతాలకే పరిమితం చేయాలని భావిస్తోంది. కాలుష్యం ఎక్కువగా పెరిగిపోతుడడంతో హైదరాబాద్ మహానగరంలో డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. అందులో భాగంగా హైదరాబాద్‌లో నడుస్తున్న ఆర్టీసీ బస్సుల్లో 90% బస్సులు డీజిల్ వాహనాలే. అందుకని డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతలకు తరలించాలని నిర్ణయించింది. ఇక, మూడు వేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లో తిప్పనున్నారు. ఇక, బస్సుల తర్వాత అత్యధికంగా రోడ్ల మీద నడిచే వాహనాల్లో ఆటోలు కూడా ప్రధానం. అందుకనే డీజిల్‌తో నడిచే ఆటోలను కూడా ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించాలని రింగ్ రోడ్డు లోపల తిరిగేందకు ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి గురువారం జరిగిన రవాణా శాఖ ఉత్సవాల్లో ప్రకటించారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి అందించాలంటే కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకొందామని సీఎం పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడాలంటే ఎట్టి పరిస్థితుల్లో డీజిల్ వాహనాలు తిరగకూడదని చెప్పారు. డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు వరకే పరిమితం చేయాలని సూచించారు. అలాగే డీజిల్ ఆటోలను సైతం నగర శివారులకు తరలించాలని భావిస్తున్నట్లు



తెలిపారు. అయితే, ఎలక్ట్రిక్ బస్సులు వాడాలనుకోవడం సరే, కానీ ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు స్కీం తో ఆదాయ కోల్పోయిన ఆటోలకు ఇప్పుడు డీజిల్ ఆటోలకు సిటీలో తిరగనివ్వమని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అది కచ్చితంగా షాకింగ్ న్యూస్ అంటున్నారు. అయితే దీనిపై ఇప్పుడు ఆటో యూనియన్ ఎలా స్పందిస్తాయో చూడాలి. హైదరాబాద్ మహానగరంలో దాదాపుగా ఆటోలన్ని ఎల్పీజీ తో నడుస్తూ ఉన్నాయి. అయితే హైదరాబాద్‌లో నడుస్తున్న డీజిల్ ఆటోల సంఖ్య ఎంత అనేది తేలితే ఈ నిర్ణయం వల్ల ఆటో యూనియన్ నుంచి వ్యతిరేకత ఎంత మేర వస్తుందనేది అంచనా వేయొచ్చు..! కాలుష్యాన్ని తగ్గించాలనుకోవడం మంచి ఆలోచన. డీజిల్ వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డు లోపల తిరగవద్దనుకునే ఆలోచన మంచిదే..! కానీ దానివల్ల ఆటో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు మాత్రం నగరంలో డీజిల్ ఆటోలు తిరగకూడదని నిర్ణయం వల్ల ఇబ్బంది పడటం తప్పని పరిస్థితిలో కనిపిస్తుంది.

## చెత్తపై సమస్య పరిష్కారానికి జీహెచ్ఎంసీ అనేక చర్యలు

**సిటీలో జీవీపీ పాయింట్స్ ఏర్పాటుకు సన్నద్ధం**

**ప్రత్యేక క్యాబిన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం**

**హైదరాబాద్, డిసెంబర్ 6తెలుగు వెలుగు :**

హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో చెత్త పెద్ద సమస్యే. చెత్తను ఎక్కడపడితే అక్కడే వేస్తున్నారు. సమస్య పరిష్కారానికి జీహెచ్ఎంసీ అనేక చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేదు. దీంతో దుర్వాసన, దోమలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ పరిస్థితుల్లో జీహెచ్ఎంసీ కొత్త ప్రణాళికను రూపొందించేందుకు సన్నద్ధమవుతోంది. ఐతే.. ఇందులో ఒక షాక్ కూడా ఉంది. ఈ చెత్తను సేకరించడానికి ప్రభుత్వం సిటీలో అక్కడక్కడా గార్బేజ్ వర్నరబుల్ పాయింట్ లను గుర్తించింది. ఇవన్నీ తీవ్రమైన చెత్తను పారపోస్తున్న ప్రాంతాలుగా అధికారులు గుర్తించారు. ఇక్కడ ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా ముగ్గులు వేయడం, ప్రత్యేకంగా ఓ వ్యక్తిని కాపాలాగా పెట్టడం వంటి కొన్ని చర్యలను చేపట్టింది. అయినా ప్రజలు తీరు మార్చుకోవట్లేదనీ, ఏదో ఒక రకంగా చెత్త వేస్తూనే ఉన్నారని అధికారులు అంటున్నారు. గ్రేటర్‌లో చెత్త సమస్యను పరిష్కరించడానికి జీహెచ్ఎంసీ కొత్త ప్లాన్ రూపొందించింది. చెత్త పేరుకుపోకుండా, చెత్త కనిపించకుండా ఉండడానికి ప్రత్యేక క్యాబిన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. జీహెచ్ఎంసీ పరిధిలోని చాలా ప్రాంతాల్లో గార్బేజ్ కలెక్షన్ సెంటర్ పేరుతో అల్రెడీ ఏర్పాటు చేశారు. చెత్త వేసినప్పుడు ఆ చెత్త.. డస్ట్ బిన్‌లో పడకుండా.. కింద పడితే.. అది ప్రజలకు కనిపించకుండా ఉండేలా ఈ క్యాబిన్‌లను రూపొందించారు. తద్వారా ఆ చెత్త ఉన్న ప్రదేశం చూడటానికి అందంగానే కనిపిస్తుంది. ప్రధానంగా మురికివాడల్లో ఈ క్యాబిన్ లను మరింతగా ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. చెత్త ఎక్కువగా పేరుకుపోతున్న ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో గార్బేజ్ కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. మొదటి దశలో తీవ్రమైన చెత్త ఉత్పత్తి ప్రాంతాల్లో చెత్త సేకరణ కోసం ప్రత్యేక క్యాబిన్‌లో రెండు డస్ట్ బిన్‌లు ఉంటాయి. చెత్త కనిపించకుండా ఉండేలా క్యాబిన్‌ను రూపొందించారు. ప్రధానంగా చెత్త ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. మురికివాడల్లో గార్బేజ్ కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. చాలా ప్రాంతాల్లో చెత్తను ఎక్కడిపడితే అక్కడ వేస్తున్నట్లు గుర్తించారు. దీనిని అరికట్టడానికి భారీగా పెనాల్టీ వేయాలని నిర్ణయించారు. దీనికోసం ప్రత్యేకంగా మొబైల్ యాప్ తయారు చేస్తున్నామనీ, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. తద్వారా త్వరలో భారీ ఫైన్లు వేసేందుకు అధికారులు ప్లాన్ రెడీ చేస్తున్నట్లు తెలిసింది. అందువల్ల ప్రజలు అప్రమత్తమై.. చెత్తను ఎక్కడ వెయ్యాలో అక్కడే వెయ్యడం ద్వారా ఎలాంటి సమస్యా ఉండదు.

## ఇన్ని నిర్బంధాలు ఎందుకు?

**రాష్ట్రంలో నియంతృత్వ పాలన : హరీశ్‌రావు**

**హైదరాబాద్,డిసెంబర్ 6 తెలుగు వెలుగు :**

రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్ళనివ్వకుండా ఈ నిర్బంధాలు ఎందుకని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇది నీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుటద్దమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకవైపు ప్రజా పాలన విజయోత్సవాలు అని ప్రచారం చేసుకుంటూ, మరోవైపు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించావని ధ్వజమెత్తారు. మీ అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి హైదరాబాద్ నడిగడ్డపై ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నాడని చెప్పారు. అదుపులోకి తీసుకున్న తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## సచివాలయంలో ఈ నెల 9న విగ్రహావిష్కరణ

**కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం**

**తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**హైదరాబాద్, డిసెంబర్ 6తెలుగు వెలుగు :**



తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరపున ఆహ్వానిస్తామన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

## వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయుడు

**అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం**

**బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ : మాజీ సీఎం కేసీఆర్**

**హైదరాబాద్, డిసెంబర్ 6 తెలుగు వెలుగు :**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని కేసీఆర్ కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. వారి విశేష కృషిని, వారు అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహం గా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన బీఆర్ అంబేద్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్' అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడింప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేసిందన్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని కేసీఆర్ పేర్కొన్నారు.



Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690